Epaper : Pallevelugu Epaper Stand

పల్లె ప్రగతి.. ప్రజావెలుగే లక్ష్యం..

# పల్లెవెలుగు

తెలుగు దిన పత్రిక


బుధవారం | 17 | ఫిబ్రవరి 2021

సంపుటి : 8 | సంచిక : 273 | పేజీలు : 8 | వెల : రూ.4/-

Printed and Published From : Kurnool, Vijayawada, Anantapur, Tirupathi, Nellore, Kadapa



అద్వితీయ..విజయమే..! 2లో



తగ్గుతున్న..కరోనా మరణాలు 5లో



# 'జల' సమాధి

- కాల్వలోకి దూసుకెళ్లిన బస్సు
- 40 మంది మృత్యువాత
- మధ్యప్రదేశ్‌లో పెను విషాదం
- మృతులకు రూ.5లక్షలు పరిహారం
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధాని, ఉపరాష్ట్రపతి
- శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు అమిత్ షా ఫోన్

...మిగతా 2 లో



# 10న పుర పోరు

- 12 నగరపాలక సంస్థలు, 75 పురపాలక, నగర పంచాయతీల్లో పోలింగ్
- గతేడాది ఎక్కడ ఆగాయో అక్కణ్నుంచే ప్రక్రియ
- మార్చి 2న నామినేషన్ల ఉపసంహరణతో మొదలు

14న ఓట్ల లెక్కింపు



పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగింపు దశకు వస్తున్న సమయంలో రాష్ట్రంలో మరో ఎన్నికల పోరుకు తెరలేచింది. పల్లెపోరు పూర్తయ్యేసరికి పట్టణాల్లో ఎన్నికల సందడి జోరందుకోనుంది. కరోనా కారణంగా గత ఏడాది మార్చిలో వాయిదా పడిన పుర, నగరపాలక, నగర పంచాయతీ ఎన్నికల పోలింగును వచ్చే నెల 10న నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎక్కడ ఆగాయో అక్కడి నుంచే మళ్లీ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పేర్కొంది. 12 నగరపాలక సంస్థలు, 75 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో మార్చి 2న నామినేషన్ల ఉపసంహరణతో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై. ...మిగతా 2లో

## తెదేపా నేత పల్లా శ్రీనివాసరావు దీక్ష భగ్నం



- బలవంతంగా ఆసుపత్రికి తరలింపు
- తెదేపా శ్రేణులు,పోలీసుల మధ్య తోపులాట
- దీక్ష కొనసాగిస్తానన్న నేత పల్లా
- పల్లా శ్రీనివాస్‌ను పరామర్శించిన తెదేపా అధినేత చంద్రబాబు
- స్టీల్ ప్లాంట్ లేకపోతే విశాఖ లేదన్న చంద్రబాబు

**(పల్లెవెలుగు, విశాఖపట్టణం) :** విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తెదేపా నేత పల్లా శ్రీనివాసరావు చేపట్టిన ఆమరణ దీక్షను అర్ధరాత్రి పోలీసులు భగ్నం చేశారు. శ్రీనివాసరావును దీక్ష శిబిరం నుంచి నగరంలోని కృషి ఐకాన్ ఆసుపత్రికి బలవంతంగా తరలించారు. పల్లాను ఆసుపత్రికి తరలిస్తుండగా తెదేపా కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా శ్రేణులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులకు వ్యతిరేకంగా తెదేపా కార్యకర్తలు నినాదాలు చేశారు. గత ఆరురోజులుగా పల్లా ఆమరణ దీక్ష చేస్తున్నారు. పల్లా దీక్షకు

...మిగతా 2లో

# ఓటరు కోరితే వీడియో తీయాల్సిందే..!

- వీడియోగ్రఫీ విషయంలో ఎస్ఈసీ ఆదేశాలను పాటించాలని హైకోర్టు ఉత్తర్వు
- ఒక్క ఓటరు కోరినా సంబంధిత పంచాయతీలో వీడియో తీయాలి : హైకోర్టు

**పల్లెవెలుగు న్యూస్ నెట్‌వర్క్ :** పంచాయతీ ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియను వీడియో తీయాలని కోరుతూ వేసిన పిటిషన్లపై ఏపీ హైకోర్టు మంగళవారం తీర్పు ఇచ్చింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను వీడియో తీయాలని ఏదైనా ఆదేశాలు జారీ చేసింది. వీడియో గ్రఫీ విషయంలో ఎస్ఈసీ ఆదేశాలను పాటించాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఎస్ఈసీకి తెలిపింది. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎస్ఈసీదేనని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియను సీసీ కెమెరాలో రికార్డు చేయాలని లేదా వీడియో తీయాలని ఎస్ఈసీ ఈనెల 13న ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేసేలా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించాలని కోరుతూ కృష్ణా జిల్లాకు చెందిన శ్రీపతి నాంచారయ్య, గుంటూరు జిల్లాకు చెందిన ఎం.ప్రతాప్ నాయక్ హైకోర్టులో అత్యవసరంగా వ్యాజ్యం దాఖలు చేశారు. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియను వీడియో తీయాలన్న ఎస్ఈసీ ఇచ్చిన ఆదేశాలు అమలు కావడం

...మిగతా 2లో




# దివ్యాంగులు లేని రాష్ట్రంగా ఏపి




- చెవిటి, మూగ, వైకల్యాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలి
- వైకల్యంతో బాధపడేవారికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- కంటి వెలుగు తరహాలో కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు చేయాలి
- కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లను తొలిసారి ప్రారంభించిన ఘనత ఏపిదే
- బాధితుల్లో లోపాలను ముందుగా గుర్తించి,వీలైనంత త్వరగా ఆపరేషన్లు చేయాలి
- నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి

**( పల్లెవెలుగు, అమరావతి ) :** చెవిటి, మూగ వైకల్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు తరహాలో కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు చేయాలని సూచించారు. బాధితుల్లో ఇలాంటి లోపాలను ముందుగా గుర్తించి వారికి. ...మిగతా 2లో

## 151మంది ఎమ్మెల్యేలున్నా భయమెంద

**అమరావతి:** గ్రామీణ స్థాయిలో జనసేన బలంగా ఉందనే విషయాన్ని ఏపీ పంచాయతీ ఎన్నికల ఫలితాల గణంకాలే రుజువు చేస్తున్నాయని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మొదటి విడతలో 18శాతానికి పైగా ఓట్లు వస్తే.. రెండో విడతలో అది 22శాతం దాటిందని అభిప్రా యపడ్డారు. పార్టీ భావజాలం, పార్టీ శ్రేణుల మద్దతుతో రెండో దశలో 250కి పైగా సర్పంచ్, ఉప సర్పంచ్ స్థానాలు గెలిచామన్నారు. 1,500పైగా పంచాయతీల్లో రెండో స్థానంలో నిలిచామని.. 1,500 వార్డులను కైవసం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు పవన్ పేరిట జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది.ప్రలోభాలకు తట్టుకొని నిలబడటం గర్వకారణంపంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ ఒత్తిళ్లు, బెదిరింపులు, ప్రలోభాలకు తట్టుకొని యువత, ఆడపడుచులు నిలబడటం నిజంగా గర్వకారణమంటూ వారికి పవన్



అభినందనలు తెలిపారు. పోటీలో నిలిచినవారికి జనసైనికులు, నాయకులూ అండగా నిలిచారని.. జనసేన మద్దతుదారుల గెలుపుతో మార్పు మొదలైందన్నారు. గ్రామ వాలంటీర్ల వ్యవస్థను అధికార పార్టీ ఎమ్మెల్యేలు దుర్వినియోగం చేస్తున్నారని పవన్ కల్యాణ్ ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల్లో ఓట్లు వేయని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దు చేస్తామంటూ వాళ్లతో బెదిరింపులకు దిగుతున్నార. 5 లో

## ద్వితీయ..విజయమే

- టీమిండియా అద్భుత ప్రదర్శన
- ఇంగ్లాండ్‌ను దెబ్బ తీసిన అశ్విన్

(మొదటిపేజీ తరువాయి )

**(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) :** చెపాక్ వేదికగా జరిగిన రెండో టెస్టులో టీమ్‌ఇండియా అద్వితీయ విజయం సాధించింది. అశ్విన్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఇంగ్లాండ్ సుదీర్ఘ ఫార్మాట్‌లో భారీ ఓటమి చవిచూసింది. 482 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 164 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో విజృంభించిన.. అక్షర్ 5/60, అశ్విన్ 3/53 మరోసారి చెలరేగారు. దీంతో భారత్ 317 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 53/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు మంగళవారం ఆట మొదలెట్టిన ఇంగ్లాండ్ మరో 111 పరుగులు చేసి చివరి ఏడు వికెట్లు కోల్పోయింది. దీంతో నాలుగు టెస్టుల సిరీస్‌ను భారత్ 1-1తో సమం చేసింది. కొండంత లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ నాలుగోరోజు కనీస పోరాటం చేయలేదు. ఆదిలోనే అశ్విన్.. లారెన్స్(26)ను బోల్తా కొట్టించడంతో ఇంగ్లాండ్ వికెట్ల పతనం మొదలైంది. కెప్టెన్ జోరూట్(33బీ 92 బంతుల్లో 3అడ్4) వికెట్ కాపాడుకునే ప్రయత్నం చేసినా ధాటిగా పరుగులు చేయలేకపోయాడు. ఈ క్రమంలోనే బెన్‌స్టోక్స్(8), ఓలీపోప్(12), బెన్ ఫోక్స్(2) వరుసగా విఫలమయ్యారు. దాంతో ఇంగ్లాండ్ భోజన విరామ సమయానికే 116/7తో ఓటమికి చేరువైంది. ఇక రెండో సెషన్‌లో ఇంగ్లాండ్‌ను ఆలౌట్ చేయడానికి భారత్‌కు ఎక్కువ సమయం పట్టలేదు. అక్షర్ వరుస ఓవర్లలో రూట్, స్టోన్‌ను(0) ఔట్ చేయడంతో ఇంగ్లాండ్ ఓటమి లాంఛనమే అయింది. అయితే, చివర్లో మొయిన్ అలీ(43బీ 18 బంతుల్లో 3%ఇ4, 5ఇ%6) సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. బ్రాడ్‌తో కలిసి పదో వికెట్‌కు 38 పరుగులు జోడించాడు. ఈ క్రమంలోనే అర్ధశతకానికి చేరువైన అతడు కుల్‌దీప్ బౌలింగ్‌లో ఫ్రంట్‌ఫుట్ వచ్చి షాట్ ఆడేందుకు యత్నించగా స్టంపౌటయ్యాడు. అలా ఇంగ్లాండ్ 164 పరుగులకు ఆలౌటైంది.

## దివ్యాంగులు లేని రాష్ట్రంగా ఏపి

(మొదటిపేజీ తరువాయి )

పల్లెవెలుగు:వీలైనంత త్వరగా ఆపరేషన్లు చేయాలన్నారు. ప్రజాసంకల్ప యాత్ర సమయంలో కనీసం 100 మంది పిల్లలు తన వద్దకు వచ్చారని, వారందరికీ ఆపరేషన్లు చేయించామని సీఎం ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇలాంటి వైకల్యంతో బాధపడేవారికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుపై మంగళవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా చెవిటి, మూగ వైకల్యం నివారించడానికి అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాల్లో అమలు చేస్తున్న విధానాలపై అధికారులతో చర్చించారు.

**ఏపీకే ఆ ఘనత :** అలాగే పాఠశాల విద్యార్థులకు కూడా శబ్ధగ్రహణ పరీక్షలపై సీఎం చర్చించారు. ఇలాంటి కార్యక్రమాలతో వినికిడి లోపాన్ని ముందుగానే గుర్తించి తగిన విధంగా వైద్యం చేయించే అవకాశం ఉంటుందని సీఎం భావించారు. కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లను తొలిసారి ప్రారంభించిన ఘనత ఏపీకి దక్కుతుందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను మరింత ఆధునికంగా నిర్వహించడంపై సమావేశంలో చర్చించారు. ఎంఆర్ఐ కంపాటిబిలిటీతో ఆధునిక పరిజ్ఞానం సహాయంతో ఆపరేషన్లు చేయడంపై కూడా సమీక్షించారు. స్క్రీనింగ్ లో గుర్తించిన వారికి పూర్తిస్థాయి వైద్యం, ఆపరేషన్లు చేయంచడంపై సమగ్ర కార్యాచరణ ఉండాలని సీఎం జగన్ ఆదేశించారు.సమగ్ర కార్యాచరణ తయారు చేయాలి : అప్పుడే పుట్టిన శిశువులతో పాటు, చిన్నారులకు, స్కూలు విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించాలన్నారు. వీటికి అవసరమైన పరికరాలు, వాటి నిర్వహణా విధానం, అలాగే వినికిడి, మూగ లాంటి లోపాలు గుర్తించిన వారికి కంటి వెలుగు తరహాలోనే సర్జరీలు చేయించాలని ఆదేశాలు జారీచేశారు. సర్జరీలు చేయాల్సిన అవసరంలేని వారికి అందించాల్సిన పరికరాలపైనా ఆలోచన చేసి, వీటన్నింటిపై సమగ్ర కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. ఆస్పత్రుల్లో అప్పుడే

# జల..సమాధి

(మొదటిపేజీ తరువాయి )

**(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) :** మధ్యప్రదేశ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. బస్సు అదుపు తప్పి కాల్వలోకి దూసుకెళ్లిన ఘటనలో 40మంది జలసమాధి అయ్యారు. వీరిలో 21 మంది పురుషులు, 18మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. మంగళవారం ఉదయం 8.30గంటల సమయంలో సిధి జిల్లాలోని పట్నా గ్రామంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. తొలుత 18మంది మృతిచెందినట్టు వార్తలు వచ్చినప్పటికీ సహాయక చర్యల్లో మరిన్ని మృతదేహాలను గుర్తించారు. బస్సు పూర్తిగా కాల్వలో మునిగిపోవడంతో ఇంకొందరు గల్లంతయ్యారు. ఘటన సమయంలో బస్సులో దాదాపు 60 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. దీనిపై రేవా డివిజినల్ కమిషనర్ రాజేశ్ జైన్ మాట్లాడుతూ.. సహాయక చర్యల్లో ఏడుగురిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చామని చెప్పారు. గల్లంతైన వారికోసం సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నట్టు చెప్పారు. సిధి జిల్లా కేంద్రం నుంచి 80 కి.మీల దూరంలో ఈ రోజు ఉదయం 8.30గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. కాగా.. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఇవాళ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మధ్యప్రదేశ్‌లో పర్యటించాల్సి ఉంది. ఈ ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ఆయన పర్యటనను రద్దు చేసింది.మృతులకు రూ.5లక్షలు పరిహారం: సీఎం ఈ ఘటనపై మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. సహాయక చర్యలు కొనసాగుతున్నట్టు తెలిపారు. ఇద్దరు మంత్రులు ఘటనా స్థలం వద్దకు వెళ్తున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు తన సానుభూతి ప్రకటిస్తూ వీడియో సందేశాన్ని ట్వీట్ చేశారు. ప్రధాని, ఉపరాష్ట్రపతి తీవ్ర విచారం : ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తీవ్ర విచారం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సహాయక చర్యల్లో స్థానిక అధికారులు క్రియాశీలంగా నిర్వహిస్తున్నట్టు ట్వీట్ చేశారు. ఈ ఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనలో మృతులకు ప్రధాని నరేంద్ర మోదీ రూ.2లక్షలు, తీవ్ర గాయాలపాలైన వారికి రూ.50వేలు చొప్పున పరిహారం ప్రకటించారు.శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు అమిత్ షా ఫోన్ : ఈ ఘటన తనను బాధించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ట్వీట్ చేశారు. మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఫోన్ చేసినట్టు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఓటర్ కోరితే వీడియో తీయాల్సిందే..!

మొదటిపేజీ తరువాయి )

లేదన్నారు. ఈనెల 17, 21 తేదీల్లో జరగనున్న మూడు, నాలుగో విడత పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపును రికార్డు చేసేలా ఆదేశించాలని కోరారు. ఎస్ఈసీ తరపు న్యాయవాది అశ్వనీకుమార్ వాదనలు వినిపిస్తూ.. ఈనెల 13న ఇచ్చిన ఉత్తర్వులకు సవరణ చేస్తూ ఈనెల 15న ఉత్తర్వులు జారీచేశామన్నారు. అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో కెమెరాల ఏర్పాటుకు ఆదేశాలిచ్చామన్నారు. పూర్తిగా సీసీ కెమేరాల ఏర్పాటుకు గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతికపరంగా సాధ్యపడదన్నారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్లది కేవలం ఆందోళన మాత్రమేనన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తున్నారో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల సంఘా న్ని(ఎస్ఈసీ)హైకోర్టు కోరింది. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపునకు అనుసరిస్తున్న విధానం ఏమిటని ప్రశ్నించింది. ఇరువురి వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది

## తెదేపా నేత పల్లా శ్రీనివాసరావు దీక్ష భగ్నం

మొదటిపేజీ తరువాయి )

సంఘీభావం తెలిపేందుకు తెదేపా అధినేత చంద్రబాబు ఈ రోజు విశాఖ రానున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు పర్యటనకు ముందే పోలీసులు దీక్ష భగ్నం చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేయాలన్న కేంద్ర నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ నెల 10న మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు దీక్ష చేపట్టారు. దీంతో పెద్ద ఎత్తున తెదేపా నేతలు పల్లా దీక్షకు సంఘీభావం తెలిపారు. అమరావతి రైతులు సైతం విశాఖ చేరుకుని పల్లా దీక్షకు మద్దతు తెలిపారు.

**దీక్ష కొనసాగిస్తా:** పల్లాఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... పోలీసులు అర్ధరాత్రి దీక్ష భగ్నం చేయడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వ వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు దీక్ష కొనసాగిస్తానని స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు న్యాయం చేయాలని పల్లా డిమాండ్ చేశారు.

స్టీల్ ప్లాంట్ లేకపోతే విశాఖ లేదు చంద్రబాబుఐదు లక్షల మందికి ఉపాధి కల్పించిన సంస్థ విశాఖ ఉక్కు అని.. ఆమరణ దీక్షతో ఉక్కు ఉద్యమానికి మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ఊపిరి పోశారని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన పల్లా శ్రీనివాస్‌ను చంద్రబాబు పరామర్శించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. విశాఖలో ఆనాటి పోరాటంతో స్వయంగా ఇందిరాగాంధీనే దిగివచ్చారని.. అన్నిటికంటే విశాఖే మంచిదని ఆ రోజే కమిటీ నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. 32 మంది ప్రాణ త్యాగం ఫలితమే విశాఖ ఉక్కు అని.. స్టీల్ ప్లాంట్ లేకపోతే ఇవాళ విశాఖ లేదన్నారు. ఉక్కు పరిశ్రమను సాధించే క్రమంలో చేసిన ప్రాణత్యాగాలకు సీఎం జగన్ విలువ లేకుండా చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు.పోర్ట్ బేస్‌లో ఎక్కడా స్టీల్ ప్లాంట్ లేదని. ఒక్క విశాఖలోనే ఉందన్నారు. ఆనాడు రైతులిచ్చిన భూమి విలువ ఇవాళ రూ.వేల కోట్లు ఉంటుందని చెప్పారు. ప్రజావేదిక విధ్వంసంతో ప్రారంభమైన వైకాపా పాలన ఇవాళ అదే తీరుతో కొనసాగుతోందని విమర్శించారు. అంతటితో ఆగకుండా కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో రాష్ట్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టడం మొదలుపెట్టారని ఆరోపించారు. “విశాఖ ప్రజల అభిప్రాయాలు తీసుకున్నాకే అమరావతిని రాజధానిగా ప్రకటించాం. విశాఖ అంటే నాకు ప్రాణం. నేను మెచ్చే నగరం ఎప్పుడూ విశాఖనే. ఇక్కడి ప్రజలు మంచివారు. నీతి, నిజాయతీతో ప్రజలుండే ప్రాంతం.. శాంతిని కోరుకునే ప్రాంతం విశాఖపట్నం. కాలక్రమేనా దేశంలోని అన్ని ప్రాంతాల వారు వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. ఇవాళ ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖ ఒకటి. రాష్ట్రానికి విశాఖ ఎప్పటికీ ఆర్థిక రాజధానిగానే ఉంటుంది” అని అన్నారు.

## 10న పుర పోరు

**పల్లెవెలుగు**:14న ఓట్ల లెక్కింపుతో పూర్తవుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు గతంలో ఒకరోజు ఇచ్చిన గడువును ఈసారి రెండు రోజులకు పెంచారు. మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ), విజయవాడ నగరపాలక సంస్థ (వీఎంసీ)లకు వేర్వేరుగా, మిగతా 8 నగరపాలక సంస్థలకు కలిపి ఒకటి, 75 పురపాలక సంఘాలు, నగర పంచాయతీలకు కలిపి మరొకటి చొప్పున మొత్తం 4 నోటిఫికేషన్లను ఎన్నికల సంఘం జారీ చేసింది.అనుకూల వాతావరణం ఉన్నందునే..కొవిడ్ కారణంగా గత ఏడాది మార్చి 15న వాయిదా వేసిన ఎన్నికలు మళ్లీ నిర్వహించేందుకు రాష్ట్రంలో ప్రస్తుతం అనుకూల వాతావరణం ఉన్నట్లు గుర్తించి పునఃప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం జారీచేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. 2020 మార్చి 9న ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చి నామినేషన్ల ఉపసంహరణ దశలో కొవిడ్‌ను దృష్టిలో పెట్టుకొని ఆరు వారాలు వాయిదా వేసిన విషయాన్ని ప్రస్తావించింది. కొవిడ్ తీవ్రత కొనసాగడంతో తదుపరి నిర్ణయం వెలువడే వరకు ఎన్నికల వాయిదా నిర్ణయం అమలులో ఉంటుందని మే 6న మరో నోటిఫికేషన్ ఇచ్చినట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణకు అనుకూల వాతావరణం ఉందని నిర్ధరించుకున్నాక.. గతంలో నిలిచిపోయిన దగ్గర నుంచే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించి, పూర్తి చేయాలని నిర్ణయించినట్లు ఎన్నికల సంఘం వివరించింది.

ఎన్నికలు నిర్వహించే పురపాలక, నగర పంచాయతీలు: (జిల్లాల వారీగా)

**శ్రీకాకుళం:** ఇచ్ఛాపురం, పలాస-కాశీబుగ్గ, పాలకొండ
**విజయనగరం:** బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు, నెల్లిమర్ల
**విశాఖపట్నం:** నర్సీపట్నం, ఎలమంచిలి
**తూర్పు గోదావరి:** అమలాపురం, తుని, పిఠాపురం, సామర్లకోట, మండపేట, రామచంద్రపురం, పెద్దాపురం, ఏలేశ్వరం, గొల్లప్రోలు, ముమ్మిడివరం
**పశ్చిమ గోదావరి:** నర్సాపురం, నిడదవోలు, కొవ్వూరు, జంగారెడ్డిగూడెం
**కృష్ణా:** నూజివీడు, పెడన, ఉయ్యూరు, నందిగామ, తిరువూరు
**గుంటూరు:** తెనాలి, చిలకలూరిపేట, రేపల్లె, మాచర్ల, సత్తెనపల్లె, వినుకొండ, పిడుగురాళ్ల
**ప్రకాశం:** చీరాల, మార్కాపురం, అద్దంకి, చీమకుర్తి, కనిగిరి, గిద్దలూరు
**నెల్లూరు:** వెంకటగిరి, ఆత్మకూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట
అనంతపురం: హిందూపురం, గుంతకల్లు, తాడిపత్రి, ధర్మవరం, కదిరి, రాయదుర్గం, గుత్తి, కల్యాణదుర్గం, పుట్టపర్తి, మడకశిర
**కర్నూలు**: ఆదోని, నంద్యాల, ఎమ్మిగనూరు, డోన్, నందికొట్కూరు, గూడూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు
**కడప:** ప్రొద్దుటూరు, పులివెందుల, జమ్మలమడుగు, బద్వేలు, రాయచోటి, మైదుకూరు, యర్రగుంట్ల
**చిత్తూరు:** మదనపల్లె, పుంగనూరు, పలమనేరు, నగరి, పుత్తూరు

వీటిలో వార్డులు: 2,123

రిజర్వు చేసిన స్థానాలు: ఎస్టీ 84, ఎస్సీ 286, బీసీ 643, జనరల్ (మహిళ) 609, జనరల్ 501

ఎన్నికలు నిర్వహించని నగరపాలక సంస్థలు: కోర్టు కేసుల కారణంగా శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, నెల్లూరుల్లో ఎన్నికలు నిర్వహించడం లేదు. కాకినాడలో ఇప్పటికే పాలకవర్గం ఉన్నందున నోటిఫికేషన్ జారీ చేయలేదు.

ఎన్నికలు నిర్వహించని పురపాలక, నగర పంచాయతీలు: కోర్టు కేసులు, వార్డుల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేయకపోవడం వంటి కారణాలతో రాజాం, ఆమదాలవలస, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, ఆకివీడు, భీమవరం, గుడివాడ, జగ్గయ్యపేట, కొండపల్లి, తాడేపల్లి, బాపట్ల, మంగళగిరి, పొన్నూరు, నరసరావుపేట, గురజాల, దాచేపల్లి, దర్శి, కందుకూరు, కావలి, గూడూరు (నెల్లూరు జిల్లా), బుచ్చిరెడ్డిపాళెం, బేతంచెర్ల, శ్రీకాళహస్తి, కుప్పం, రాజంపేట, కమలాపురం, పామిడి, పెనుకొండల్లో ఎన్నికలు నిర్వహించడం లేదు.

అమల్లోకి ఎన్నికల ప్రవర్తన నియమావళిపట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలైనందున పట్టణాలు, నగరాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినట్లేనని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పష్టం చేసింది.

# దివ్యాంగులు లేని రాష్ట్రంగా ఏపి

మొదటిపేజీ తరువాయి )

వీలైనంత త్వరగా ఆపరేషన్లు చేయాలన్నారు. ప్రజాసంకల్ప యాత్ర సమయంలో కనీసం 100 మంది పిల్లలు తన వద్దకు వచ్చారని, వారందరికీ ఆపరేషన్లు చేయించామని సీఎం ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇలాంటి వైకల్యంతో బాధపడేవారికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుపై మంగళవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా చెవిటి, మూగ వైకల్యం నివారించడానికి అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాల్లో అమలు చేస్తున్న విధానాలపై అధికారులతో చర్చించారు.


**ఏపీకే ఆ ఘనత :** అలాగే పాఠశాల విద్యార్థులకు కూడా శబ్ధగ్రహణ పరీక్షలపై సీఎం చర్చించారు. ఇలాంటి కార్యక్రమాలతో వినికిడి లోపాన్ని ముందుగానే గుర్తించి తగిన విధంగా వైద్యం చేయించే అవకాశం ఉంటుందని సీఎం భావించారు. కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లను తొలిసారి ప్రారంభించిన ఘనత ఏపీకి దక్కుతుందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను మరింత ఆధునికంగా నిర్వహించడంపై సమావేశంలో చర్చించారు. ఎంఆర్ఐ కంపాటిబిలిటీతో ఆధునిక పరిజ్ఞానం సహాయంతో ఆపరేషన్లు చేయడంపై కూడా సమీక్షించారు. స్క్రీనింగ్ లో గుర్తించిన వారికి పూర్తిస్థాయి వైద్యం, ఆపరేషన్లు చేయంచడంపై సమగ్ర కార్యాచరణ ఉండాలని సీఎం జగన్ ఆదేశించారు.

**సమగ్ర కార్యాచరణ తయారు చేయాలి :** అప్పుడే పుట్టిన శిశువులతో పాటు, చిన్నారులకు, స్కూలు విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించాలన్నారు. వీటికి అవసరమైన పరికరాలు, వాటి నిర్వహణా విధానం, అలాగే వినికిడి, మూగ లాంటి లోపాలు గుర్తించిన వారికి కంటి వెలుగు తరహాలోనే సర్జరీలు చేయించాలని ఆదేశాలు జారీచేశారు. సర్జరీలు చేయాల్సిన అవసరంలేని వారికి అందించాల్సిన పరికరాలపైనా ఆలోచన చేసి, వీటన్నింటిపై సమగ్ర కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. ఆస్పత్రుల్లో అప్పుడే పుట్టిన శిశువులకు, విలేజ్ క్లినిక్స్‌లో చిన్నారులకు, కంటివెలుగు తరహాలో పాఠశాలల్లో చిన్నారులకు, వినికిడి సమస్య ఉందా? లేదా? అన్నదానిపై పరీక్షలు నిర్వహించడంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా శిశువులకు 1వ నెల, 3వనెల, 6వ నెలల్లో పరీక్షలు చేయించాల్సి ఉంటుందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పరీక్షలు చేసిన తర్వాత లోపాలు లేకపోతే ఆ పిల్లలను సర్టిఫై చేయాలని సీఎం తెలిపారు. చెవిటి, మూగ లోపాలను ముందుగానే గుర్తించడానికి నిర్వహించే పరీక్షలపై సమగ్ర ప్రణాళిక తయారుచేయాలని ఆదేశించారు. కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేసే పరిస్థితి ప్రభుత్వాసుపత్రుల్లో ఉండాలన్నారు. ప్రతి బోధనాసుపత్రిలో అలాంటి సర్జరీలు చేసే సదుపాయాలు ఉండాలని సూచించారు. అవ్వాతాతలు కూడా వినికిడి సమస్యతో బాధపడుతున్నారని, వారికికూడా పరికరాలు అందించేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఇలా ప్రతిదశలోనూ కూడా ఎస్ఓపీలను తయారుచేయాలని ఆదేశించారు. కోవిడ్ కారణంగా నిలిచిపోయిన కంటివెలుగు ఆపరేషన్లను పూర్తిచేయాలి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు నీలం సాహ్ని, ఆరోగ్యశ్రీ సీఈఓ డాక్టర్ మల్లిఖార్జున, సొసైటీ టు ఎయిడ్ ద హియరింగ్ ఇంపెయిర్డ్ (సాహి) సెక్రటరీ డాక్టర్ ఈ సి వినయ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారుౖట్టిన శిశువులకు, విలేజ్ క్లినిక్స్‌లో చిన్నారులకు, కంటివెలుగు తరహాలో పాఠశాలల్లో చిన్నారులకు, వినికిడి సమస్య ఉందా? లేదా? అన్నదానిపై పరీక్షలు నిర్వహించడంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా శిశువులకు 1వ నెల, 3వనెల, 6వ నెలల్లో పరీక్షలు చేయించాల్సి ఉంటుందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పరీక్షలు చేసిన తర్వాత లోపాలు లేకపోతే ఆ పిల్లలను సర్టిఫై చేయాలని సీఎం తెలిపారు. చెవిటి, మూగ లోపాలను ముందుగానే గుర్తించడానికి నిర్వహించే పరీక్షలపై సమగ్ర ప్రణాళిక తయారుచేయాలని ఆదేశించారు. కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేసే పరిస్థితి ప్రభుత్వాసుపత్రుల్లో ఉండాలన్నారు. ప్రతి బోధనాసుపత్రిలో అలాంటి సర్జరీలు చేసే సదుపాయాలు ఉండాలని సూచించారు. అవ్వాతాతలు కూడా వినికిడి సమస్యతో బాధపడుతున్నారని, వారికికూడా పరికరాలు అందించేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఇలా ప్రతిదశలోనూ కూడా ఎస్ఓపీలను తయారుచేయాలని ఆదేశించారు. కోవిడ్ కారణంగా నిలిచిపోయిన కంటివెలుగు ఆపరేషన్లను పూర్తిచేయాలి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు నీలం సాహ్ని, ఆరోగ్యశ్రీ సీఈఓ డాక్టర్ మల్లిఖార్జున, సొసైటీ టు ఎయిడ్ ద హియరింగ్ ఇంపెయిర్డ్ (సాహి) సెక్రటరీ డాక్టర్ ఈ సి వినయ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.శిశువులకు 1వ నెల, 3వనెల, 6వ నెలల్లో పరీక్షలు చేయించాల్సి ఉంటుందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పరీక్షలు చేసిన తర్వాత లోపాలు లేకపోతే ఆ పిల్లలను సర్టిఫై చేయాలని సీఎం తెలిపారు. చెవిటి, మూగ లోపాలను ముందుగానే గుర్తించడానికి నిర్వహించే పరీక్షలపై సమగ్ర ప్రణాళిక తయారుచేయా ఆదేశించారు.

# సొమ్ము తీసుకోండి.. ఓటు మాకు వేయండి..!

## ➲ భారీగా తాయిలాల పంపిణీ






**పల్లెవెలుగు, నందికొట్కూరు:** నందికొట్కూరు నియోజకవర్గంలో ఓటర్లకు నగదు తోపాటు పురుషులకు మందు, మహిళలకు శీతలపా నీయాలను పంపిణీ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దులో ఉండటంతో తెలంగాణ మద్యం ఇక్కడికి తెచ్చి ఓటర్లకు పంపిణీ చేశారు. ఎన్నికలకు దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే నిల్వలు పెట్టుకుని ఓటర్లకు పంపిణీ చేస్తున్నారు. నదిలో రాకపోకలు సాగిస్తూ మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలోనీ 77 పంచాయతీల్లో రెండు పంచాయతీలు ఏకగ్రవంగా ఎన్నిక కావడం జరిగింది.మిగిలిన 75 పంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ ప్రతి పంచాయతీలో నువ్వానేనా అన్నట్లు పోటీ జరుగుతోంది. పోటీ ఉత్కంఠగా మారిన గ్రామాల్లో ఓటుకు రూ.1000 నుంచి రూ.3వేల వరకు పంపిణీ చేస్తున్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని నందికొట్కూరు మండలంలోని ఒక గ్రామంలో ఒకేవర్గంలో ఇద్దరు అభ్యర్థులు సర్పంచి పదవికి పోటీలో ఉన్నారు. ఇక్కడ ఓటుకు రూ.2,500 పంపిణీ చేసిన అభ్యర్థులు సొమ్ము కావాలంటే ఇంకా తీసుకోండి.. ఓటు మాత్రం నాకే వేయండి.. అంటూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒక నాయకుడు చికెన్, మద్యం పంపిణి చేస్తున్నారు. ప్రచారం పూర్తికావడంతో తాయిలాలకు తెరలేపారు. జూపా డబంగ్లా, నంది కొట్కూరు, పగి డ్యాల మండలములోనీ పలు పంచాయతీలో విందు భోజనాలతోపాటు మద్యం పంపిణీ చేస్తున్నారు. ఇక్కడ ఒక గ్రామంలో ఒక వర్గం వారు ఇప్పటికే ఓటుకు రూ.2వేలు పంపిణీ చేశారు. మరో గ్రామంలో రూ.500 నుండి రూ, 1500 చొప్పున పంపిణీ చేశారు. పూర్తిస్థాయిలో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మంగళ వారం రాత్రి పూర్తిగా తాయిలాల పంపిణీపైనే దృష్టిసా రించారు. ఉమ్మడి కుటుంబాల్లో 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న కుటుంబాలకు ప్యాకేజీలు అందిస్తున్నారు. తాము గెలిస్తే ఏం చేస్తామో ముందుగానే హామీలు ఇస్తున్నారు. గెలుపు వ్యూహాలు రచిస్తున్నారు. 17న జరుగు ఎన్నికల ఫలితాల కోసం సాయంత్రం దాకా వేచి చూడాలి.

# అధికార పార్టీకి ప్రజలు ఓటుతోనే బుద్ధి చెబుతారు

➲ గోనెగండ్ల ఉప సర్పంచ్ పదవి మైనార్టీలకే

➲ అభివృద్ధి చేశాం ....ఓట్లడుగుతున్నాం : కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి







**పల్లెవెలుగు, గోనెగండ్ల:** మండల కేంద్రమైన గోనెగండ్ల లోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వం అభివృద్ధి విస్మరించిందని, అధికార పార్టీ అరాచకాలను ప్రజలు గమనిస్తూ న్నారని,అధికార పార్టీ కి ప్రజలు ఓటుతోనే బుద్ధి చెపుతారని అన్నారు.గతంలో మేము గోనెగండ్ల తో పాటు అన్ని గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేశామని అన్నారు. కావున గోనెగండ్ల లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారురాలైన మా తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థి హైమావతి ని గోనెగండ్ల సర్పంచ్ గా గ్రామ ప్రజలందరూ ఓటు వేసి,వేయించి అత్యధిక ఓట్లతో గెలిపించాలని అన్నారు. అలాగే గ్రామంలో ఈ ఎన్నికల్లో గోనెగండ్ల లో మైనార్టీలు 11 మందికి వార్డు మెంబర్లు గా అవకాశం ఇచ్చామని, ఎన్నికల్లో మైనార్టీలకు పెద్ద పీట వేస్తామన్నారు. అలాగే మైనార్టీలకు ఉపసర్పంచ్ పదవిని కేటాయిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అలాగే గోనెగండ్ల గ్రామ ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి హైమావతి గెలుపు కై ప్రచారం లో పాల్గొంటానని,గోనెగండ్ల లోని నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యం తో గ్రామంలో ప్రచారం చేసి సర్పంచ్ అభ్యర్థి పూజారి హైమావతి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ ప్రభాకర్ నాయుడు, రమేష్ నాయుడు, శ్రీధర్ నాయుడు, తిరుపతయ్య, నుర,,యూనూస్, లక్ష్మీకాంత్,బాబు నాయుడు, మదీనా, చంద్రశేఖర్ ,చెంగల్ రాయుడు, మునిస్వామి, ఊట్ల రంగస్వామి,పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


# ఇంటివద్దకే రేషన్ బియ్యం






**పల్లెవెలుగు, బనగానపల్లె :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారి మేదో మనస్సునుండి వెలువడ్డ మరో ఆణిముత్యం లాంటి పథకం ఇంటివద్దకే నిత్యావసర సరుకుల పంపిణి కార్యక్రమం. మహిళలు కొందరు వృద్ధులు నెత్తిమీద 25 కేజీలు 30,35 కేజీలు ఇలా రేషన్ కార్డులో వున్న విదంగా రేషన్ వేయించుకొని నెత్తిమీద పెట్టుకొని వెళుతుంటే ఆనాటి పాదయాత్రలో చూసి చెలించిన జగనన్న ఇంటివద్దకే రేషన్ సరుకుల పంపిణి చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. బనగానపల్లె పట్టణంలో ఇంటివద్దకే వెళ్లి ప్రజలకు రేషన్ అందించడం జరిగింది. 6వ వార్డులో వాలంటీర్లు జహారబి, దేవలత, అలిబేగ్ ఆధ్వర్యంలో ఇంటివద్దకే వెళ్లి ప్రజలకు రేషన్ బియ్యం అందించడం జరిగింది ఈకార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి తాసీల్దార్ ఆల్ ఫ్రెడ్ వచ్చి పరిశీలించి ప్రారంభించడం జరిగింది.స్థానికంగా వున్న వైసీపీ నాయకులు,నూతనంగా ఏర్పడ్డ 6వార్డు మెంబర్ సురేష్ పాల్గొన్నారు.

## అఖండ మెజారిటీతో గెలిపించండి మోరు సాల్మన్ రాజు



**పల్లెవెలుగు,ఏలూరు:** దెందులూరు నియోజకవర్గం ఏలూరు రూరల్ మండలం గుడివాకలంక గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మరియు గ్రామ నాయకులు.యువకులు సానుభూతిపరులు బలపరిచిన వ్యక్తి గా.దెందులూరు శాసనసభ్యులు కొట్టారు అబ్బయ్య చౌదరి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కి అఖండ మెజార్టీ చేకూర్చాలని వైసీపీ నాయకులు మోరు సాల్మన్ రాజు విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సాల్మన్ రాజు ఒక ప్రకటనలో మాట్లాడుతూ గుడివాకలంక గ్రామం ప్రశాంతతకు నిలయమని. విభేదాలకు పట్టుదలకు పోకుండా గ్రామ అభివృద్ధికి సహకరించాలని వైసిపి పార్టీలో కష్టపడి పనిచేసిన వ్యక్తి కి ప్రతి ఒక్కరూ ఓటేసి సర్పంచ్ అభ్యర్థి విజయానికి సహక రించాలన్నారు. ఎన్నికలప్పుడు కష్టపడి.చమటోడ్చి ధైర్య సాహసాలతో పని చేసిన వైసిపి పార్టీ యువత. ప్రాణాలకు తెగించి పార్టీ విజయం కోసం కృషి చేసిన వారికి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఫార్టీ ఇయర్స్ ఇండస్ట్రీ అనే పదంనికి కాలం చెల్లిపో యిందని. లేవలేని నడవలేని అభివృద్ధికి సహకరించ లేని వయస్సు మళ్ళిన శరీరానికి తన నివాసంలోనే విశ్రాంతి తీసుకోవాలని జోస్యం చెప్పారు.కొత్త తరనికి అవకాశం కల్పించాలని. యువత కు సహకరించి గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని సాల్మన్ రాజు సూచించారు.ఇదే గ్రామంలో సెంటు భూమి లేని నిరుపేదలుఉన్నరు. అటువంటి వారిని గుర్తించి ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి అవకాశం కల్పిస్తే.వయసు పైబడిన పెద్దలమని చెప్పుకునే నాయకులు మోకాలడ్డు పెట్టి ఇళ్ల స్థలాలు. రోడ్లు. డ్రైనేజీలు.ఇలా అభివృద్ధి పనులు జరగకుండా అడ్డు పడటం వృద్ధ పెద్దలకు సమంజసం కాదన్నారు. గుడివా కలంక గ్రామ ప్రజలు గుర్తెరిగి కష్టపడి పని చేసి అభివృద్ధి పనులు చేస్తున్న వైసిపి సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేసి అఖండ మెజార్టీతో విజయం చేకూర్చాలని హృదయపూ ర్వకంగా కోరుకుంటున్నట్లు సాల్మన్ రాజు తెలియజేశారు.


# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోవిడ్ వ్యాక్సిన్ రెండవ డోసు



**పల్లెవెలుగు, దేవనకొండ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోవిద్ వ్యాక్సిన్ రెండవ డోసు జరుగుతున్నదని వైద్యాధికారి రమేష్ తెలియజేశారు పి హెచ్ సి సిబ్బంది ఆశా కార్యకర్తలు రెండవ బోసు వ్యాక్సిన్ వేయించుకున్నారు వైద్యాధికారి రమేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రమేష్ తో పాటు సిహెచ్ శాంత హెచ్ ఈ ఈశ్వరయ్య సూపర్వైజర్ హనుమంత్ అమ్మ రవి కిషోర్ శ్రీధర్ మరియు ఆశా కార్యకర్తలు అహల్య త్రివేణి సుంకన్న కిరణ్ మరియు పి.హెచ్.సి సిబ్బంది పాల్గొని వ్యాక్సిన్ వేయించుకున్నారు కువైట్ వ్యాక్సిన్ సురక్షితమైనది అందరూ వేయించుకోవాలని హెల్త్ డిపార్ట్మెంట్ సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు అంగన్వాడి కార్యకర్తలు అందరూ తప్పకుండా కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలని డాక్టర్ వైద్యాధికారి రమేష్ తెలియజేశారు.

# ఇంటింటికి రేషన్ పంపిణీ బాధ్యతగా చేపట్టాలి

### దేశంలోనే అద్భుతమైన బృహత్తర పథకం మాజీ జెడ్పిటిసి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి



**పల్లెవెలుగు ,రాయచోటి :** నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామంలో ఇంటింటికి రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ వలాంటియర్లు , ఎం.డి.యూ.డ్రైవర్లు లబ్ధిదారులకు బాధ్యతగా పంపిణీ చేపట్టాలని లక్కిరెడ్డిపల్లె మాజీ జెడ్పిటిసి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నుండి ప్రారంభం అయిన ఇంటింటికి రేషన్ పంపిణీ కార్యక్ర మంలో భాగంగా మంగళవారం లక్కిరె డ్డిపల్లె తహసిల్దార్ తులశమ్మ, డిప్యూటీ తహసిల్దార్ కార్తిక్ ప్రభు ల ఆధ్వర్యంలో స్థానిక మద్దిరేవుల గ్రామం షాప్ నెంబర్ 25 పరిధి లోని అప్పలరాజు పల్లె , బిల్డింగ్ ఎస్సి కాలనీ లల్లో లబ్ధిదారులకు మాజీ జెడ్పిటిసి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చక్కెర, బియ్యం ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే రేషన్ పంపిణీ విధానము అద్భుతమని ఆయన కొని యాడారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి కి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సయ్యద్ అమీర్, వైఎస్సార్ సీపీ నాయకులు రాజారెడ్డి, సంజీవ రెడ్డి, నరసింహారాజు, వెంకట్రామి రెడ్డి, అశోక్ రెడ్డి, చిన్నప్ప, వెంకటరమణ, సునీల్ రాజు, అశోక్ రాజు, నరేష్ రాజు, నాగశేషా రెడ్డి,సుబ్బయ్య, రమణ, శివనారాయన, తదితరులు ఉన్నారు.

# సామాన్య ప్రజలు జీవించగలరా ?


## పరిస్థితి ఇలాగే కొనసాగితే తిరుగుబాటు తప్పదు




**పల్లెవెలుగు, నంద్యాల :** కేంద్ర ప్రభుత్వం గత ఆరు నెలల నుండి వరుసగా పెట్రోల్ , డీజిల్ , నిత్యావసర ధరలు పెంచుతూ పోతుంటే పేద , మధ్యతరగతి , సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితి ఉందనీ , రోజూ రెక్కాడి సంపాదించిన కూలీ డబ్బులు సైతం పెరిగిన ధరలతో , వివిధ రకాల పన్నులతో , సుంకాలతో కడుపునింపుకోలేని పరిస్థితి ఏర్పడిందని , తక్షణమే పెంచిన నిత్యావసర , పెట్రోల్ , డీజీల్ , వంటగ్యాస్ ధరలను తగ్గించి ప్రజలను కాపాడాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ( ఏ.ఐ.ఎఫ్.బి ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని రాజునాయుడు కోరారు. మంగళవారం నాడు ఆయన నంద్యాలలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కరోనా నేపథ్యంలో ప్రజల ఆర్థిక స్థితి గతులు పూర్తిగా దెబ్బతిన్నాయనీ , అసలే ఉపాధి లేక , ఉద్యోగాలు లేక సామాన్య మధ్య తరగతి ప్రజలు అల్లాడుతుంటే ప్రజల సంక్షేమానికి బాటలు వేయాల్సిన ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేసి ప్రతిదీ మూడు నుంచి నాలుగు రెట్లు రేట్లు పెంచుతున్నారన్నారు. కందిపప్పు , గోధుమ పిండి , పంచధార , కారం , వంటనూనే తదితర నిత్యావసర వస్తువుల రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయనీ , పెట్రోల్ , డీజిల్ , వంటగ్యాస్ ధరలైతే స్టాక్ మార్కెట్ రేట్లలా రోజుకో సారి పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తిరుగుబాటు భారీ ఎత్తున తప్పదని , పేద ప్రజల కడుపులు నింపాలి కానీ వారి కడుపులు కొట్టి కార్పోరేట్లకు ఊడిగం చేయాలని చూస్తే సహించబోమన్నారు. ఆలాగే దేశానికి అన్నం పెట్టే రైతు తమ న్యాయమైన హక్కుల కోసం , కేంద్రం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ బిల్లులకు వ్యతిరేఖంగా ఢిల్లీ పురవీధుల్లో గత 90 రోజుల నుండీ పోరాటం చేస్తున్నా ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరు చాలా భాధాకరమన్నారు.

## నెరుడుప్పల పంచాయతీకి వైసీపీ అభ్యర్థి భీమక్క ఏకగ్రీవం







**పల్లెవెలుగు ,గోనెగండ్ల :** గోనెగండ్ల మండల పరిధిలోని నెరుడుప్పల గ్రామంలో మంగళవారం వైసిపి మద్దతుదారురాలు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నెరుడుప్పల కురువ కీ. శే .తిప్పారెడ్డి భార్య భీమక్క నెరుడుప్పల ఉమ్మడి గ్రామాల పంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామానికి స్మశాన వాటిక స్థలం ను ఇచ్చేందుకు రెండు గ్రామాల గ్రామ పెద్దల సమక్షంలో తీర్మానం కావడంతో ఉమ్మడి గ్రామాల పెద్దల ఒప్పందంతో ఎన్నుకున్నారు. గత 20సంవత్సరాల క్రితం ఇదే కుటుంబానికి పెద్దలు ఏకగ్రీవంగా పంచాయతీ సర్పంచ్ పదవిని దక్కించుకోగా ఇప్పుడు నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సహకారంతో మరి సారి ఏకగ్రీవం కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైన కె భీమక్క ఎమ్మెల్యే చెన్న కేశవ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇందుకోసం సహకరించిన రెండు గ్రామాల గ్రామ పెద్దలకు, ప్రజలకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పెద్దల,నాయకుల సహకారంతో గ్రామ అభివృద్ధిని మరింత చేసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఏకగ్రీవ పత్రాన్ని అధికారులు సర్పంచ్ అభ్యర్థి భీమక్క కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోవిందు గోవిందు రాఘవేంద్ర పిల్లిగుండ్ల నాగన్న పిల్లిగుండ్ల నాగరాజు రాఘవేంద్ర రెడ్డి తేదేపా రామాంజనేయులు రామలింగప్ప రవికుమార్ తదితరులు ఉన్నారు.

# ఐటీ నియామకాలు పెరుగుతాయ్

## నాస్‌కామ్ అంచనాలు

**2020-21లో రూ.14.50 లక్షల కోట్ల ఆదాయం**
**మొత్తం ఉద్యోగులు 44.7 లక్షలకు**
**కొత్త టెక్ అంకురాలు 1600**



**ముంబయి:** మన దేశ ఐటీ సంస్థల ఆదాయాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2.3 శాతం వృద్ధితో 19,400 కోట్ల డాలర్ల (సుమారు రూ.14.50 లక్షల కోట్ల)కు చేరుకుంటాయని నాస్‌కామ్ అంచనా వేస్తోంది. ఇందులో ఎగుమతులే 1.9 శాతం వృద్ధితో 15,000 కోట్ల డాలర్ల (రూ.11.25 లక్షల కోట్ల)కు చేరొచ్చని అంచనా. నికరంగా 1.38 లక్షల మందికి కొత్తగా ఉద్యోగాలివ్వడంతో, ఈ పరిశ్రమలోని మొత్తం నిపుణుల సంఖ్య 44.7 లక్షలకు చేరిందని ఈ ఆర్థిక సంవత్సరానికి ఇచ్చిన సమీక్షలో పేర్కొంది.సత్వరం పుంజుకుంది ఐటీనే కరోనా నేపథ్యంలోనూ పుంజుకున్న తొలి రంగం ఐటీనే. మార్చి 2021తో ముగిసే ఏడాదిలో దేశీయ ఆదాయాలు 3.4 శాతం పెరిగి 4,500 కోట్ల డాలర్ల (సుమారు రూ.3.37 లక్షల కోట్ల)కు చేరొచ్చు. టెక్ అంకురాలు 12,500కు భారత జీడీపీలో ఐటీ పరిశ్రమకు ప్రస్తుతం 8 శాతం వాటా ఉంది. సేవల ఎగుమతుల్లో 50%బీ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో 50 శాతం వాటా ఈ రంగానిదే. 2020-21లో దేశీయ ఐటీ కంపెనీలు భారత్‌లో 1.15 లక్షలుబీ అమెరికాలో 8000 చొప్పున పేటెంట్లకు దరఖాస్తు చేసుకున్నాయి. 1600 కొత్త అంకురాలు అవతరించడంతో మొత్తం టెక్ అంకురాల సంఖ్య 12,500కు చేరింది.చేతిలో భారీ ఆర్డర్లు నమోదిత కంపెనీలు వెల్లడించిన ఆర్డర్లే 1500 కోట్ల డాలర్ల మేర ఉన్నాయని.. ఐటీ రంగంపై సానుకూల దృక్పథంతో ఉన్నట్లు 100 మంది చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లతో నిర్వహించిన సర్వేలో తేలింది. నియామకాలు సైతం 2020తో పోలిస్తే 2021లో ఎక్కువగా ఉంటాయని 95 శాతం మంది చెప్పడం విశేషం.భవిష్యత్‌లో వీటిదే హవా కృత్రిమ మేధ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ సాంకేతికతలు మరింతగా రాణించనున్నాయి. భవిష్యత్‌లో ఇల్లు-కార్యాలయం నుంచి పనిచేసే హైబ్రిడ్ నమూనా కొనసాగొచ్చు. ఏది ఎంత శాతం అన్నది చెప్పడం చాలా కష్టం.

**ఆదాయ అంచనాలు**(విభాగాల వారీగా)

| | వృద్ధి | ఆదాయం (కోట్ల డాలర్లలో) |
|---|---|---|
| ఐటీ సేవలు | 2.7 | 9900 |
| బీపీఎమ్ | 2.3 | 3800 |
| సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు | 2.7 | 900 |
| హార్డ్‌వేర్ ఉత్పత్తులు | 4.1 | 1600 |
| ఇంజనీరింగ్, ఆర్ అండ్ డీ | -0.2 | 3100 |
| ఇ-కామర్స్ | 4.8 | 5700 |

## టంప్‌పై 9/11 తరహా కమిషన్!

**ఊపందుకుంటోన్న డిమాండ్**
**మద్దతు తెలుపుతున్నరిపబ్లికన్లు**



**వాషింగ్టన్:** క్యావిటల్ హింసా కాండ చిక్కుల్లోంచి అవెంరికామాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బయటపడేలా కనిపించడం లేదు. అభిశంసన నుంచి గట్టెక్కినా ఆయనకు మరిన్ని సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది ఉగ్రవాదులు 9/11 దాడి చేసినపుడు ఏర్పాటు చేసిన స్వతంత్ర దర్యాప్తు కమిషన్ తరహాలోనూ క్యాపిటల్ భవనంపై దాడిపైనా విచారణ చేయాలన్న డిమాండ్లు పెరుగుతున్నాయి. దీనికి డెమొక్రాట్లతో పాటు.. రిపబ్లికన్లూ మద్దతిస్తుండడం విశేషం. "ఏం జరిగిందనే విషయంపై సమగ్ర విచారణ జరపాలి.

## డైట్ డ్రింక్స్ తాగుతున్నారా..




ఆరోగ్యంపై స్పృహ పెరిగాక ఆహారంపైనా అదే స్థాయిలో జాగ్రత్త మొదలైంది. ఫలితంగా ఏ ఆహారంలో ఎన్ని కేలరీలు ఉన్నాయి? ఏ పానీయంలో ఎంత సుగర్ శాతం ఉంది? లాంటి తదితర వాటినీ గమనించడం మొదలైంది. దీనిని తమకు అనుకూలంగా మలచుకొనేందుకు వివిధ ఆహార ఉత్పత్తుల, పానీయాల సంస్థలు రంగంలోకి దిగాయి. కూల్‌డ్రింక్స్ స్థానంలో ఎనర్జీ డ్రింకులు, డైట్ డ్రింక్‌లు మార్కెట్లో ప్రాచుర్యం పొందాయి. కూల్ డ్రింక్స్‌తో ఉండే నష్టాలు వీటితో ఉండవనే వాదనలు బయలుదేరాయి. వీటితో తక్షణ శక్తి వస్తుందని, బరువు తగ్గుతారని, డయాబెటిక్ పేషెంట్లు నిర్భయంగా తాగవచ్చని.. అనేక పుకార్లు వీటి చుట్టూ హల్‌చల్ చేస్తున్నాయి. అసలు నిజంగా ఈ పానీయాలు మేలు చేస్తాయా? వీటితో నిజంగానే ఏ సమస్యలు ఉండవా? చూద్దాం.1950 నుంచే నిజానికి డైట్ డ్రింక్స్‌కు ప్రస్తుతం ఆదరణ పెరుగుతోన్నప్పటికీ వాస్తవానికి వీటి ఉనికి 1950 నుంచే ఉంది. అప్పట్లో వీటిని మధుమేహ వ్యాధిగ్రస్థుల కోసం ప్రత్యేకంగా తయారు చేశారు. ఆ తర్వాత క్రమంగా ఇవి బరువు తగ్గడం కోసం, చక్కెర శాతం తక్కువ తీసుకోవాలనుకునేవారి కోసం రూపొందించినట్లు ప్రచారంలోకి వచ్చింది. డైట్ డ్రింక్స్‌ను కార్బొనేటేడ్ వాటర్, స్వీట్నర్ (కృత్రిమ తీపి పదార్థం), రంగులు, ఫ్లేవర్స్ తదితర వాటిని ఉపయోగించి చేస్తారు. డైట్ డ్రింక్స్‌లో కేలరీలు ఉండవు. 354 ఎంఎల్ డైట్ సోడా క్యాన్(డబ్బా)లో కేలరీలు, చక్కెర, ప్రొటీన్ శాతం జీరో. 40 మిల్లీగ్రాముల సోడియం మాత్రమే ఉంటుంది.అయితే, కృత్రిమ తీపిపదార్థంతో చేసే అన్ని డైట్ డ్రింక్‌లూ కేలరీలు లేనివి, సుగర్ ఫ్రీ అయినవీ కాదు. కొన్నింటిలో కొంచెం చక్కెర, మరికొంత స్వీట్నర్ ఉపయోగిస్తారు. ఉదాహరణకు కృత్రిమ తీపిపదార్థం స్టివియాతో తయారుచేసే 'కోకా కోలా లైఫ్' డైట్ సోడాలో 24 గ్రాముల చక్కెర కూడా ఉంటుంది. అంటే బ్రాండ్‌ను బట్టి డైట్ డ్రింక్స్‌లోనూ తేడాలుంటాయి. అయితే, అన్నింటిలోనూ సర్వసాధారణంగా ఉండేవి మాత్రం కార్బొనేటెడ్ నీరు, స్వీట్నర్స్, యాసిడ్స్, కలర్స్, ఫ్లేవర్స్, ప్రిజర్వేటివ్స్, విటమిన్స్, మినరల్స్, కెఫైన్


**.బరువు తగ్గడం నిజమేనా?**




డైట్ డ్రింక్స్‌లో కేలరీల శాతం సున్నా అని చెప్పుకున్నాం కదా. దాని ప్రకారం సహజంగానే ఇది బరువు తగ్గడంలో తోడ్పడుతుందని ప్రచారంలోకి వచ్చింది. అయితే, దీనిపై భిన్న వాదనలు ఉన్నాయి. డైట్ డ్రింక్స్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సమస్యలు, ఊబకాయం ముప్పు ఉన్నాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. డైట్ డ్రింక్‌లోని స్వీట్నర్ ప్రభావం వల్ల మెదడులోని డోపమైన్ స్పందనలు మారడం, అలాగే ఆకలి హార్మోన్ల సంఖ్య వృద్ధి చెందడం దీనికి కారణమంటున్నాయి. ముఖ్యంగా కేలరీలు లేని డైట్ డ్రింక్స్ తాగడం వల్ల అధిక స్థాయిలో తీపి, కేలరీలు ఉన్న ఆహారం తీసుకోవడంపై ధ్యాస ఎక్కువవుతుందని, ఆ ప్రకారం ఇది బరువు పెరగడం, ఊబకాయానికి దారి తీస్తుందని వివరిస్తున్నాయి మరొక అధ్యయనం ఏం చెబుతోందంటే సాధారణంగా మద్యం విపరీతంగా సేవించే వారు, చెడు అలవాట్లు ఉన్నవారు ఎక్కువగా డైట్ సోడాలను తాగుతుంటారు. ఆ కారణంగానే డైట్ సోడాకు, బరువు పెరగడానికి మధ్య పరస్పర సంబంధం ఉన్నట్లు కనిపిస్తోందని పేర్కొంటోంది. అయితే, ఇవన్నీ పరిశీలనాత్మక అధ్యయనాలే. కానీ, ఈ పరిశోధనలను డైట్ డ్రింక్స్ తయారీ కంపెనీలు ప్రభావితం చేస్తున్నాయనేది ఆరోపణ

మధుమేహం, హృద్రోగాలకు అవకాశం?

డైట్ డ్రింక్స్‌లో కేలరీలు, షుగర్, ఫ్యాట్ లేనప్పటికీ దీన్ని తాగడం వల్ల టైప్ 2 డయాబెటిస్, హృద్రోగాలు వస్తున్నట్లు కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. అలాంటి ఒక అధ్యయనం ప్రకారం రోజుకు కనీసం ఒక డైట్ సోడా తాగేవారిలో టైప్ 2 డయాబెటిస్ వచ్చేందుకు 8 నుంచి 13శాతం మేర అవకాశం ఉన్నట్లు తేలింది. అలాగే రోజూ కనీసం ఒక బాటిల్ డైట్ డ్రింక్ తాగే 64,850 మంది మహిళల్లో టైప్2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 21శాతం ఉన్నట్లు మరొక పరిశోధన చెప్పింది. అయితే, సాధారణ డ్రింక్స్‌తో పోలిస్తే ఈ ప్రమాదం సగమే కావడం గమనార్హం. తాజాగా వెల్లడైన మరొక అధ్యయనం డైట్ డ్రింక్స్‌కు మధుమేహానికి సంబంధం లేదంటోంది. ఇక డైట్ డ్రింక్స్‌పై ఉన్న మరో ప్రచారం. దీనికి తోడు గుండెపోటు కూడా వచ్చే ప్రమాదం ఉందని మరొక పరిశోధన పేర్కొంది. అయితే ముందు చెప్పుకున్నట్లు ఇవన్నీ పరిశీలనాత్మక అధ్యయనాలే. నిజానికి డైట్ సోడా తాగడానికి బీపీ పెరగడానికి, గుండెపోటుకు మధ్య సంబంధం ప్రయోగాత్మకంగా కనుగొనలేదు.అలా ఆరంభంబరువు పెరిగితే సమస్యలు పెరుగుతాయన్న స్పృహ పెరిగాక 'డైట్' పదార్థాలైన ఆస్పర్టమ్, సిక్లమేట్స్, శాచరిన్, ఎసెసుల్ఫేమ్‌కె, సుక్రలోజ్ వంటి వాటిని ఉపయోగించే తయారు చేసేవే డైట్ డ్రింక్స్. ఇప్పుడు మార్కెట్‌లో లభ్యమయ్యే డైట్ కోక్, కోక్ జీరో, పెప్సి మాక్స్, స్ప్రైట్ జీరో వంటివి ఇలాంటివే. కొన్నింటిపై 'డైట్'కు బదులు 'లైట్' అని కూడా ఒంటుంది



**ఊపిరితిత్తుల సమస్యలు కూడా..**దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు రావడానికి డైట్ డ్రింక్స్‌కు మధ్య సంబంధం ఉందని మరో వాదన ప్రచారంలో ఉంది. ఇది నిజమో కాదో తేల్చేందుకు 15,368 మందిపై ఒక అధ్యయ నం జరిగింది. వీరిలో సగం మంది రోజూ కనీసం ఒక గ్లాస్ డైట్ డ్రింక్ తాగేవారు కాగా, మిగిలిన వారు వారానికి ఒకసారి ఒక డైట్ డ్రింక్స్ తాగేవాళ్లుఇందులో వారానికి ఒకసారి తాగేవారితో పోలిస్తే రోజూ తాగేవారికి దీర్ఘకాలిక ఊపిరితిత్తుల సమస్యలు వచ్చే ప్రమాదం రెట్టింపు ఉన్నట్లు తేలింది. డైట్ డ్రింక్స్‌లో అధిక స్థాయిలో ఉన్న భాస్వరం.. మూత్రపిండాల్లో ఆమ్ల శాతం పెరిగేందుకు తోడ్పడు తోందని, ఫలితంగా కిడ్నీపై దుష్ప్రభావం.

# అదిరిందయ్యా అశ్విన్

- చెపాక్‌లో శతక్కొట్టిన స్పిన్నర్
- విజయానికి చేరువలో భారత్
- రెండో ఇన్నింగ్స్‌లో 286
- 482 పరుగుల ఛేదనలో ఇంగ్లాండ్ 53/3చెన్నైజి







**పల్లెవెలుగు:**సొంతగడ్డపై అశ్విన్ హవా మామూలుగా లేదు. అన్నీ తానై జట్టును విజయపథంలో నడిపిస్తున్నాడు. గిరగిరా బంతులతో ఇంగ్లాండ్‌ను చుట్టేసిన అతడు.. బ్యాట్‌తోనూ ఆహా అనిపించాడు. బ్యాట్స్‌మెన్ చెమటలు కక్కుతున్న పిచ్‌పై చిరస్మరణీయ శతకంతో ప్రత్యర్థికి పుంజుకునే అవకాశమే లేకుండా చేశాడు. నాలుగో రోజు టీమ్‌ఇండియా గెలుపు దాదాపు లాంఛనమే. కావాల్సింది ఏడు వికెట్లే. ఏమాత్రం సాధ్యం అనిపించని 482 పరుగుల లక్ష్యఛేదనలో ఇంగ్లాండ్ 53కే మూడు వికెట్లు చేజార్చుకుంది. భారత్ ఎంత త్వరగా మ్యాచ్‌ను ముగించగలుగుతుంది అన్నదే ప్రశ్న!
రవిచంద్రన్ అశ్విన్ ఆల్‌రౌండ్ జోరుతో రెండో టెస్టులో భారత్ విజయం దిశగా దూసుకెళ్తోంది. సిరీస్‌లో లెక్క సరి చేసినట్లే. అశ్విన్ (106బీ 148 బంతుల్లో 14ఐ4, 1ఐ6) దూకుడైన శతకానికి తోడు కెప్టెన్ కోహ్లి (62బీ 149 బంతుల్లో 7ఐ4) రాణించడంతో రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 286 పరుగులు సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో 195 పరుగుల ఆధిక్యం సంపాదించిన ఆతిథ్య జట్టు మొత్తంగా 482 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేదనలో ఇంగ్లాండ్ చిక్కుల్లో పడింది. మూడో రోజు, సోమవారం ఆట ముగిసే సమయానికి 53 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. లారెన్స్ (19), రూట్ (2) క్రీజులో ఉన్నారు. బ్యాటింగ్‌కు అత్యంత కష్టంగా ఉన్న పిచ్‌పై.. బహుషా ఇంగ్లాండ్ జట్టుకు కూడా తమ అవకాశాలపై పెద్దగా ఆశలు లేకపోవచ్చు.

**అశ్విన్ అదరహో:** ఈ మ్యాచ్ నిస్సందేహం అశ్విన్‌దే. వరుసగా రెండో రోజూ మ్యాచ్‌లో హైలైట్‌గా నిలిచాడు. రెండో రోజు తన స్పిన్ మాయాజాలంతో ఇంగ్లాండ్‌ను ముప్పుతిప్పలు పెట్టిన అతడు.. మూడో రోజు అదిరే బ్యాటింగ్‌తో ఆ జట్టును దెబ్బతీశాడు. లేదంటే భారత్ ఇంత భారీ లక్ష్యాన్ని నిర్దేశించగలిగేది కాదు. అశ్విన్ క్రీజులోకి వచ్చేటప్పటికి స్కోరు 106/6. కోహ్లీకి అతడు తోడు కావడంతో జట్టు క్రమంగా కోలుకుంది. బంతి బాగా స్పిన్ అవుతున్నా చక్కని డిఫెన్స్ ఆడిన కోహ్లి.. ముచ్చటైన డ్రైవ్‌లు ఆడాడు. అతడి ఏడు బౌండరీల్లో ఎక్కువగా డ్రైవ్‌ల ద్వారా వచ్చినవే. ఇక అశ్విన్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. 28 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద స్టోక్స్ క్యాచ్ వదిలేయడంతో బతికిపోయిన అతడు.. అలవోకగా షాట్లు ఆడాడు. ఎక్కువగా స్వేర్‌లోకి ఆడాడు. స్పిన్ బౌలింగ్‌లో చక్కని కట్స్, పుల్ షాట్స్, స్వీప్స్ ఆడిన అతడు.. పేసర్లనూ సమర్థంగా ఎదుర్కొన్నాడు. బాగానే ఆడుతున్నా అతడి శతకం సాధ్యమయ్యేలా కనిపించలేదు. కోహ్లి జట్టు స్కోరు 202 వద్ద, ఆ తర్వాత కొద్దిసేపటికే కుల్‌దీప్ ఔట్ కావడంతో టీ సమయానికి భారత్ 221/8తో నిలిచింది. అప్పటికి అశ్విన్ 68. మిగిలింది ఇద్దరు టెయిలెండర్లే. అయినా ధాటిగా బ్యాటింగ్ చేసిన అతడు వాళ్లిద్దరిని కాపాడుకుంటూ, వాళ్ల సహకారంతో టెస్టుల్లో అయిదో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఇషాంత్‌తో 9వ వికెట్‌కు 27 పరుగులు జోడించాడు. ఆ తర్వాత సిరాజ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించాడు. లీచ్ బౌలింగ్‌లో కట్ షాట్ బౌండరీతో 90ల్లో అడుగుపెట్టిన అశ్విన్.. అలీ బౌలింగ్‌లో స్లాగ్ స్వీప్‌తో సిక్స్ బాదేశాడు. అలీ బంతినే బౌండరీకి తరలించి శతకాన్ని అందుకున్నాడు. సిరాజ్‌తో ఆఖరి వికెట్‌కు 49 పరుగులు జోడించిన అశ్విన్.. చివరి వికెట్‌గా వెనుదిరిగాడు. సిరాజ్ (16 నాటౌట్) రెండు సిక్స్‌లు బాదడం విశేషం.

**ఉదయం టపటపా..:** చివరికి టీమ్ ఇండియా రెండో ఇన్నింగ్స్‌లో మంచి స్కోరే సాధించింది. కానీ.. ఓవర్‌నైట్ స్కోరు 54/1తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్‌కు అంతా సాఫీగా ఏమీ సాగలేదు. పరుగుల వేట చాలా పేలవంగా మొదలైంది. చకచకా వికెట్లు కోల్పోయి కుప్పకూలే ప్రమాదంలో పడింది. పుజారా (7) అనూహ్యంగా రనౌట్ కావడంతో పతనం మొదలైంది. స్పిన్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ కోహ్లి నిలిచినా మరో వైపు క్రమం తప్పకుండా వికెట్లు పడ్డాయి. లీచ్ బౌలింగ్‌లో ఫోక్స్ చురుకుదనానికి రోహిత్ (26) స్టంపౌటయ్యాడు. అతడి బౌలింగ్‌లోనే భారీ షాట్ ఆడబోయిన పంత్ (8)నూ ఫోక్స్ స్టంపౌట్ చేశాడు. రహానె (10), అక్షర్ (7)లను అలీ వెనక్కి పంపాడు. అయితే కోహ్లీతో కలిసి అశ్విన్ ఇంగ్లాండ్ ఆశలపై నీళ్లు చల్లాడు. కష్టమైన పిచే అయినా.. నైపుణ్యం ఉంటే ఆడొచ్చని ఈ జంట నిరూపించింది. ఈ జోడీ ఏడో వికెట్‌కు విలువైన 96 పరుగులు జోడించి జట్టును తిరుగులేని స్థితిలో నిలిపింది. ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ తంటాలు పడుతోన్న ఇదే పిచ్‌పై భారత్ 182 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసింది. ఇంగ్లాండ్ స్పిన్నర్లు అశ్విన్, అక్షర్‌లా ప్రభావం చూపలేకపోయారు. వాళ్లు అశ్విన్‌లా వేగంలో మార్పులు చేయకుండా ఒకే వేగంతో బంతులేశారు. రోజు ఆరంభంలో వికెట్లు తీసినా.. ఆ తర్వాత దెబ్బతిన్నారు.

**ఇంకా ఏడే..:** భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన భారత్.. ఆ తర్వాత బంతితోనూ విజృంభించి విజయానికి రాజ బాట వేసుకుంది. ఇంగ్లాండ్ ఓపెనర్లిద్దరూ వెనుదిరిగారు. సిబ్లే (3)ను వికెట్లముందు దొరకబుచ్చుకోవడం ద్వారా అక్షర్ ఆ జట్టు పతనాన్ని ఆరంభించగా.. బర్న్స్ (25)ను అశ్విన్ వెనక్కి పంపాడు. నైట్ వాచ్‌మన్ లీచ్ (0)ను తొలి బంతికే అక్షర్ ఔట్ చేశాడు.

భారత్ తొలి ఇన్నింగ్స్: 329బీ ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్: 134

భారత్ రెండో ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (స్టంప్డ్) ఫోక్స్ (బి) లీచ్ 26బీ శుభ్‌మన్ గిల్ ఎల్బీ (బి) లీచ్ 14బీ పుజారా రనౌట్ 7బీ కోహ్లి ఎల్బీ (బి) అలీ 62బీ పంత్ (స్టంప్డ్) ఫోక్స్ (బి) లీచ్ 8బీ అజింక్య రహానె (సి) పోప్ (బి) అలీ 10బీ అక్షర్ పటేల్ ఎల్బీ (బి) అలీ 7బీ అశ్విన్ (బి) స్టోన్ 106బీ కుల్‌దీప్ ఎల్బీ (బి) అలీ 3బీ ఇషాంత్ (సి) స్టోన్ (బి) లీచ్ 7బీ సిరాజ్ నాటౌట్ 16బీ ఎక్స్‌ట్రాలు 20 మొత్తం: 85.5 ఓవర్లలో ఆలౌట్) 286బీ వికెట్ల పతనం: 1-42, 2-55, 3-55, 4-65, 5-86, 6-106, 7-202, 8-210, 9-237బీ బౌలింగ్: ఒలి స్టోన్ 6.5-1-21-1బీ లీచ్ 33-6-100-4బీ మొయిన్ అలీ 32-7-98-4బీ రూట్ 4-0-15-0బీ బ్రాడ్ 9-3-25-0బీ డాన్ లారెన్స్ 1-0-7-0

ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్: రోరీ బర్న్స్ (సి) కోహ్లి (బి) అశ్విన్ 25బీ సిబ్లే ఎల్బీ (బి) అక్షర్ 3బీ డాన్ లారెన్స్ బ్యాటింగ్ 19బీ జాక్ లీచ్ (సి) రోహిత్ (బి) అక్షర్ 0బీ రూట్ బ్యాటింగ్ 2బీ ఎక్స్‌ట్రాలు 4 మొత్తం: (19 ఓవర్లలో 3 వికెట్లకు) 53బీ వికెట్ల పతనం: 1-17, 2-49, 3-50బీ బౌలింగ్: ఇషాంత్ 2-1-6-0బీ అక్షర్ పటేల్ 9-3-15-2బీ అశ్విన్ 8-1-28-1

అశ్విన్ ఓ మ్యాచ్‌లో సెంచరీతో పాటు ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన సందర్భాలు. 2011 (ముంబయి), 2016 (నార్త్ సౌండ్)లో వెస్టిండీస్‌పై ఈ ఘనత సాధించాడు. ఇయాన్ బోథమ్ (5) మాత్రమే అశ్విన్ కంటే ఎక్కువసార్లు ఒకే మ్యాచ్‌లో సెంచరీ, ఐదు వికెట్లు అందుకున్నాడు.ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి అశ్విన్ సెంచరీ చేయడం ఇది మూడోసారి. డానియల్ వెటోరి (4) మాత్రమే అతడి కంటే ఎక్కువసార్లు ఈ ఘనత సాధించాడు.

టెస్టు మ్యాచ్‌లో ఓ ఆటగాడు సెంచరీతో పాటు పది వికెట్ల ప్రదర్శన చేసిన సందర్భాలు. ఇయాన్ బోథమ్, ఇమ్రాన్ ఖాన్, షకిబ్ అల్ హసన్ మాత్రమే ఈ జాబితాలో ఉన్నారు. రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడగొడితే అశ్విన్ వీరి సరసన చేరతాడు. పిచ్ గురించి అంతా మాట్లాడుతున్నారు. కానీ బంతులేవి అనూహ్యంగా ఎగసి హెల్మెట్లకు తగల్లేదు. ఊహించనట్లుగా బంతి ఏమీ తిరగట్లేదు. ఇలాంటి పిచ్‌పైనే మేం బ్యాటింగ్ చేసి పరుగులు సాధించాం. పిచ్‌పై ఎవరికీ ఎలాంటి అభ్యంతరం ఉంటుందని అనుకోను. విదేశాలకు వెళ్లినప్పుడు పేస్ పిచ్‌లను ఆడేటప్పుడు మేం ఎలాంటి ఫిర్యాదులు చేయం. పిచ్ గురించి విమర్శించడం కాకుండా జనం తమ ఆలోచనా తీరు మార్చుకుంటే మంచిది. ఈ పిచ్ నుంచి స్పిన్నర్లకు సహకారం ఉంది.. ప్రత్యేకంగా ఎలాంటి ప్రయత్నం చేయాల్సిన అవసరం లేదు. బంతిని వేగంగా వేయగలిగితే బ్యాట్స్‌మెన్‌కు సమస్యలు సృష్టించొచ్చు. అదే నెమ్మదిగా బంతి విసిరితే బ్యాట్స్‌మెన్ బ్యాక్‌ఫుట్‌పై ఆడే అవకాశం ఉంటుంది" – అక్షర్ పటేల్

## ముగ్గురి ప్రాణం తీసిన ఈత సరదా



**వెంకటాచలం:** సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన ఘటన నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం చెముడుగుంటలో చోటుచేసుకుంది. వికలాంగుల కాలనీ, భగత్‌సింగ్ కాలనీలో నివాసం ఉంటూ ఎనిమిదో తరగతి చదువుతున్న అలీం(13), వెంకటసాయి(13), రాజేష్(13) స్నేహితులు. ఆదివారం సెలవు కావడంతో ముగ్గురు సరదాగా చెముడుగుంట చెరువులో ఈతకు వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండటంతో ముగ్గురు పిల్లలు చెరువులో గల్లంతయ్యారు. ఇంటి నుంచి వెళ్లిన పిల్లలు ఎంత సేపటికీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాల్లో గాలించారు. పిల్లల సైకిళ్లు, దుస్తులు చెరువు గట్టుపై చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అర్ధరాత్రి సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రాత్రి వీలు కాకపోవడంతో ఈ ఉదయం గాలింపు చర్యలు చేపట్టి ముగ్గురి మృతదేహాలను వెలికి తీశారు. పిల్లల విగతజీవులుగా చూసిన తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతదేహాలను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## బంపర్ ఆఫర్ అంటూ కుచ్చుటోపీ

రూ. 1,41,500 పోగొట్టుకున్న మంగంపేట వాసి

అవుకు(కర్నూలు జిల్లా): సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్ షాపింగ్ వినియోగదారులను టార్గెట్ చేసి దోచుకుంటున్నారు. ఆన్‌లైన్ షాపింగ్ ఎక్కువగా చేసే వారిలో అమాయకులను ఎంచుకుని బురిడీ కొట్టిస్తున్నారు. అవుకు మండలంలో ఓ వ్యక్తిని ఇలాగే మోసం చేయగా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగంపేట గ్రామానికి చెందిన చింతా కోటేశ్వరరావుకు గత నెల 12వ తేదీన ఆన్‌లైన్ షాపింగ్ కంపెనీ నుంచి ఓ పోస్టల్ కవర్ వచ్చింది. అందులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్ 7477752653కు ఫోన్ చేయగా 'మీ పేరు మీద 7 లక్షల నగదు బంపర్ ఆఫర్ తగిలింది' అని నమ్మించారు.

## హైదరాబాద్ బాక్సింగ్ బ్రదర్స్ కిక్స్ అదుర్స్



**రహమత్‌నగర్:** ఓ వైపు చదువుకుంటూనే మరోవైపు కిక్ బాక్సింగ్‌లో రాణిస్తున్నారు కార్మికనగర్‌కు చెందిన ఇద్దరు అన్నదమ్ములు. అంతర్జాతీయ స్థాయిలో పతకాల సాధించాలనే లక్ష్యంతో కఠోర సాధనలు చేస్తున్నారు. పట్టుదలతో శ్రమిస్తూ అంతర్రాష్ట్ర, జాతీయ పతకాలు సాధిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. రహమత్‌నగర్ డివిజన్ కార్మికనగర్‌కు చెందిన సయ్యద్ బషీర్, అంజమున్నిసా బేగం, దంపతులకు ఇద్దరు కుమారులు సుహైల్ (23) డిగ్రీ రెండో సంవత్సరం, సయ్యద్ సల్మాన్ (22) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. తండ్రి బషీర్, ఎలక్ట్రికల్ పనులు చేస్తుంటారు. కిక్ బాక్సింగ్ పై ఆసక్తి ఉన్న అన్నదమ్ములిద్దరూ బంజారహిల్స్‌లోని ఓ కిక్ బాక్సింగ్ అకడామీలో శిక్షణ పొందారు. తొలిసారిగా 2011 నవంబర్‌లో చత్తీస్‌ఘడ్‌లో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీల్లో (అండర్ 18 60 కేజీస్) సోహెల్, సల్మాన్ ఇద్దరూ పాల్గొనగా సోహెల్ బ్రౌన్ మెడల్ సాధించాడు. తాజాగా జనవరి 21 న ఢిల్లీలోని కాల్‌కోట్ స్టేడియంలో జరిగిన పోటీల్లో కోల్‌కత్తా, కర్ణాటక బాక్సర్లను ఓటించి సోహెల్ గోల్డ్ మెడల్ సాధించాడు.అంతర్జాతీయ స్థాయిలో తలబ డుతా. అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీ లు పోటీల్లో పాల్గొ నడమే నా లక్ష్య ం. ఇందుకోసం తీవ్రంగా శ్రమిస్తూ కఠోర సాధన చేస్తున్నా. ఇందుకు తమ తల్లి తండ్రులు మరింత పోత్స హిస్తున్నారు. ఏదో ఓ రోజు అంతర్జాతీయ స్థాయిలో తనబ డుతాననే నమ్మకం ఉంది. సోహెల్ తమ్ముడే ఆదర్శం.. తమ్ముడు సోహెల్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్తా. నేను సైతం కిక్ బాక్సింగ్‌లో రాణించి రాష్ట్రానికి పేరుతెస్తా. తమ్ముడికి గోల్డ్ మెడల్ రావడం ఆనందంగా ఉంది. సయ్యద్ సల్మాన్

# తిత్లీ పాపం.. టీడీపీకి కోలుకోలేని దెబ్బ

**పల్లెవెలుగు:** ప్రతినిధి, శ్రీకాకుళం: ఉద్దానంలో టీడీపీ పతనం పతాక స్థాయికి చేరుకుంది. ఒకప్పుడు ఊరూరా చక్రం తిప్పిన ఆ పార్టీ నేతలు ఇప్పుడు కనీసం వార్డు మెంబర్ స్థానాన్ని కూడా దక్కించుకోలేని దీన స్థితికి చేరుకున్నారు. దశాబ్దాల తరబడి పాలించిన వారు పనులు చేయకపోవడం, ఆపత్కాలంలో అక్రమాలకు పాల్పడడం పతనానికి హేతువులయ్యాయి. ముఖ్యంగా తిత్లీ తుఫాన్ పరిహారంలో చేసిన అక్రమాలు టీడీపీని కోలుకోలేని విధంగా దెబ్బకొట్టాయి. పరిహారం పంపిణీలో అర్హులకు అన్యాయం చేసి, అనర్హులకు లబ్ధి చేకూర్చిన టీడీపీ నేతలకు ఉద్దానం ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు. ఏకపక్షంగా ఓట్లేసి టీడీపీ మద్దతుదారులుగా పోటీ చేసిన వారందరినీ కసి తీరా ఓడించారు.ఒంటరి మహిళల పింఛన్ల అక్రమాలు జరిగిన ప్రాంతాల్లో కూడా టీడీపీ ఘోరంగా ఓడిపోయింది. మరోవైపు సంక్షేమ పథకాలు, ఉద్దానం అభివృద్ధికి పాటు పడుతున్న వైఎస్సార్‌సీపీ మద్దతుదారులను ప్రజలు నెత్తిన పెట్టుకున్నారు. ఆ పార్టీ మద్దతుదారులుగా పోటీ చేసిన వారిని అధిక సంఖ్యలో గెలిపించుకు న్నారు. తిత్లీ తుఫాన్ సమయంలో టీడీపీ నేతల పాల్పడిన అవినీతి అంతా ఇంతా కాదు. భూమి లేని వారికి, నష్టం జరగని వారికి పరిహారం ఇప్పించి, వాస్తవంగా భూములుండి, నష్టపోయిన వారికి అన్యాయం చేశారు. ఈ పాపంలో పాలు పంచుకున్న వారందరికీ తాజా పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. ఎమ్మెల్యేలు అచ్చెన్నాయు డు, బెందాళం అశోక్, మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామ సుందర్ శివాజీ కుటుంబీకులకు ప్రజలు షాకిచ్చారు.ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ స్వ గ్రామం ఉన్న కవిటి మేజర్ పంచా

# ఘరానా మోసం: మరణించినట్లుగా నమ్మించి..

**రూ.4 కోట్లు దండుకుని పరారైన ఘరానా మోసగాడు**



**పల్లెవెలుగు,(గుంటూరు జిల్లా):** సబ్సిడీ రుణాలిప్పిస్తానంటూ వర్ధన్ మల్టీ స్టేట్ కో%--%ఆపరేటివ్ సొసైటీ పేరుతో దళితుల నుంచి రూ.4 కోట్ల వరకు దండుకుని బోర్డు తిప్పేసిన ఘరానా మోసగాడి ఉదంతమిది. తాము మోసపోయామని తెలుసుకున్న దళితులు ఆదివారం గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల్లో ఒకరైన తూర్పు గోదావరి జిల్లా మాదిగ ఐక్య వేదిక చైర్మన్ మడికి కిశోర్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు గ్రామానికి చెందిన జగతపు జాషువా అనే వ్యక్తి తాడేపల్లి బైపాస్ రోడ్డులో వర్ధన్ మల్టీ స్టేట్ ఆపరేటివ్ సొసైటీ పేరుతో ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేశాడు. (చదవండి: అంబేడ్కర్ విగ్రహానికి అవమానం) కేంద్ర ప్రభుత్వం గేదెల కొనుగోలు నిమిత్తం సబ్సిడీ రుణాలు ఇస్తోందని.. ముందుగా రూ.లక్ష చెల్లిస్తే వారి అకౌంట్‌లో రూ.1.60 లక్షలు జమ అవుతాయని నమ్మబలికాడు. రుణాలు పొందగోరే వారు ముందుగా రూ.లక్ష చొప్పున చెల్లించి సొసైటీలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరడంతో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన అనేక మంది దళితులు అతడి వలలో చిక్కి మోసపోయారు. 15 రోజుల నుంచి తాడేపల్లిలోని వర్ధన్ మల్టీ స్టేట్ ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో ఎవరూ కనిపించడం లేదని కిశోర్‌బాబు తెలిపారు. దీంతో జగతపు జాషువా గురించి ఆరా తీయగా.. అతడిపైన, అతడి కుటుంబ సభ్యులపైన మూడు రాష్ట్రాల్లో 21 కేసులు నమోదైనట్టు తెలిసిందన్నారు. అతడు ఓసారి నకిలీ పీటీ వారెంట్‌తో జైలు నుంచి తప్పించుకున్నాడని.. అంతేకాకుండా అతను చనిపోయినట్టుగా సమాజాన్ని నమ్మించి.. కొత్త ముసుగు వేసుకొని ప్రజలను మోసగిస్తున్నట్టు తెలిసిందని వివరించారు.(చదవండి: అది టీడీపీ నేతల కుట్రే)

## దొంగల కుటుంబం: వారి టార్గెట్ అదే

**దొంగలుగా మారిన కుటుంబీకులు, బంధువులు**
**బంగారం దుకాణాలే టార్గెట్‌గా వరుస నేరాలు**
**ఆరుగురిని అరెస్టు చేసిన నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్**




**పల్లెవెలుగు, (హైదరాబాద్):** ఓ కుటుంబ సభ్యులు, బంధువులు ఆరుగురు కలిసి ముఠాగా ఏర్పడ్డారు. ఓ సభ్యుడికి చెందిన ఆటోలో తిరుగుతూ బంగారం దుకాణాలను టార్గెట్‌గా చేసుకున్నారు. కస్టమర్లుగా నటిస్తూ వ్యాపారుల దృష్టి మళ్లించి బంగారం, వెండి ఆభరణాలు తస్కరిస్తున్నారు. నెల రోజుల్లో మూడు నేరాలు చేసిన ఈ ముఠాను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారని ఓఎస్డీ రాధాకిషన్‌రావు సోమవారం తెలిపారు.ప్రకాశం జిల్లాకు చెందిన వై.రేణుక, ఆమె సమీప బంధువులు ఎం.కిరణ్, వై.రాజు, అతడి భార్యలు తులసి, శ్వేత, మరో బంధువు రాణి 15 ఏళ్ల క్రితం నగరానికి వలసవచ్చారు.?హయత్‌నగర్ ప్రాంతంలో స్థిరపడిన వీరు తొలినాళ్లల్లో చిన్నచిన్న పనులు చేసినా... ఆపై తేలిగ్గా డబ్బు సంపాదించడానికి నేరాలు చేయాలని నిర్ణయించుకున్నారు. రేణుక నేతృత్వంలో వీరు ముఠా కట్టారు. ?ఈ ఐదుగురూ కిరణ్‌కు చెందిన ఆటోలో నగరంలో తిరుగుతూ దారిలో కనిపించిన జ్యువెలరీ దుకాణాల్లో తమకు అనువుగా ఉన్న దాన్ని ఎంచుకుంటారు. వినియోగదారుల మాదిరిగా అందులోకి ప్రవేశిస్తారు. ఒకరు నగలు, వస్తువులు చూపించాల్సిందిగా యజమానికి చెప్తారు. ఆయన ఆ పనిలో ఉండగా మిగిలిన వారు అతడి దృష్టి మళ్లించి చేతికి చిక్కిన బంగారు, వెండి వస్తువులు తస్కరిస్తారు. వీటిని తమ వస్త్రాల లోపలి భాగాల్లో ప్రత్యేకంగా కుట్టించిన అరల్లో పెట్టుకుని ఆ దుకాణం నుంచి బయటకు వచ్చేస్తారు. ఆపై అంతా కలిసి తమ ఆటోలోనే ఉడాయిస్తారు. చోరీ సొత్తును విక్రయించి వచ్చిన సొమ్ము పంచుకునేవారు. ఇదే తరహాలో చిక్కడపల్లిలోని రామ్‌స్వరూప్ జ్యువెలర్స్ నుంచి 600 గ్రాముల వెండి ఆభరణాలు, నాచారంలోని ఓమ్‌సాయి జ్యువెలర్స్ నుంచి 50 తులాల వెండి ఆభరణాలు, తుకారామ్‌గేట్‌లోని త్రిషాల్ జ్యువెలర్స్ నుంచి 400 గ్రాముల వెండి తస్కరించారు. తుకారాంగేట్ కేసును ఛేదించడానికి నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు. ఇన్‌స్పెక్టర్ కె.నాగేశ్వరరావు నేతృత్వంలో ఎస్సైలు కె.శ్రీకాంత్, జి.రాజశేఖర్‌రెడ్డి, బి.పరమేశ్వర్‌లతో కూడిన బృందం దర్యాప్తు చేసింది. సోమవారం ఆరుగురినీ పట్టుకుని వీరి నుంచి ఆటోతో పాటు1070 గ్రాముల వెండి ఆభరణాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుంది. వీటి విలువ రూ.2.5 లక్షల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. నిందితుల్ని తుకారాంగేట్ పోలీసులకు అప్పగించింది. ఈ ముఠాకు చెందిన రేణుకపై గతంలో వివిధ పోలీసుస్టేషన్లలో 13 కేసులు, కిరణ్‌పై 3, తులసిపై 8, శ్వేతపై 3, రాజుపై 2 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కొన్ని పోలీసుస్టేషన్లలో వీళ్లు వాంటెడ్‌గా ఉన్నట్లు పేర్కొన్నారు.పొందుతున్నారు. దాంతో క్రియాశీల రేటు 1.25 శాతంగా ఉంది. మరోవైపు, ఫిబ్రవరి 15 నాటికి 87,20,822 మంది పారిశుద్ధ్య కార్మికులు, వైద్య సిబ్బంది కరోనా టీకా తీసుకున్నారు. నిన్న ఒక్కరోజే 4,35,527 మంది టీకా తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. దేశవ్యాప్తంగా జనవరి 16న కరోనా టీకా కార్యక్రమం ప్రారంభమైన సంగతి తెలిసిందే. అలాగే టీకా మొదటి డోసు తీసుకొని 28 రోజులు పూర్తయిన వారికి ఫిబ్రవరి 13 నుంచి ప్రభుత్వం రెండో డోసును పంపిణీ చేస్తోంది.

## 151మంది ఎమ్మెల్యేలున్నా భయమెందుకు?

మొదటిపేజీ తరువాయి )

కొన్ని చోట్ల ప్రత్యర్థులను కూడా అపహరిస్తున్నారని విమర్శించారు. కడప జిల్లాలో జనసేన పార్టీ మద్దతుదారుడిని కిడ్నాప్ చేయడం బాధాకరమన్నారు. 151 మంది ఎమ్మెల్యేలు ఉండి కూడా జనసేన పార్టీ అంటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. రెండో విడత ఎన్నికల్లో రాష్ట్రంలో పలుచోట్ల జనసేన జెండా రెపరెపలాడటం సంతోషాన్నిచ్చిందన్నారు. ఏ రకంగా చూసినా ఏకగ్రీవాలు మంచిది కాదని.. పోటీతత్వం ఉండాలన్నారు.

# స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

**జిల్లా ఎస్పీ శ్రీ కే.కే.ఎన్ అన్బురాజన్ ఐ.పి.ఎస్**

**కడప ,పల్లెవెలుగు:** జిల్లాలో మూడవ విడత ఎన్నికలు జరిగే రాజంపేట రెవిన్యూ డివిజన్ లోని 11 మండలాల్లో ప్రశాంత వాతావరణం కల్పించాం. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావ రణంలో పోలింగ్ లో పాల్గొ నవచ్చు. మండలానికి ఒక డీఎస్పీ ఇన్చార్జిగా ఉంటూ పటిష్ట బందోబస్తు చర్యలు. ప్రతీ పోలింగ్ లొకేషన్ , కేంద్రాల వద్ద సరిపడా పోలీసు బందోబస్తు. అంతేకా కుండా.పోలింగ్ జరిగే గ్రామాలు, లొకేషన్ల పరిసరాలలో పరిస్థితులు సమీక్షించేందుకు రంగంలో సాయుధ బలగాలు.పోలింగ్ లొకేషన్ పరిసరాలలో 144 సెక్షన్ 30 పోలీస్ యాక్టులు అమల్లో ఉంటాయి.ఓటు వేసిన అనంతరం ప్రజలు ఆయా పరిసరాలలో గుంపులుగా గుమిగూ డకుండా ఇళ్లకు వెళ్లాలి. ఓటరు కాని వారు పోలింగ్ రోజున ఆయా గ్రామాల్లో ఉండకూ డదు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నియమ నిబంధనలు పక్కాగా అమలులో ఉంటాయి. ఓటు హక్కును వినియోగి ంచుకోవడంలో ఎవరైనా ఆటంక పరిచినా... ప్రలోభాలకు గురి చేసినా అలాంటి వారిపై కఠిన చర్యలు.గొడవలు, అల్లర్లకు దిగి కేసుల్లో ఇరుక్కోకండి. చట్టాన్ని అతిక్రమించడం... చట్టాన్ని చేతుల్లో తీసుకోవడం నేరం.పుకార్లు, వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు.నీళ్ల బాటిళు ,, ఇంకు సీసాలు, బాల్ పెన్నులు, మొబైల్ ఫోన్లు, తదితర విలువైన వస్తువులేవి పోలింగ్ కేంద్రాలలోకి అనుమతి లేదు.పోలింగ్ జరిగే ప్రాంతాలలో సి.సి కెమేరాలు, బాడీ వార్న్ కెమేరాలతో నిఘా. ఏదైనా సమస్య వస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలి.ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడిన తరువాత విజయోత్సవ ర్యాలీలు నిషేధం. టపాకా యలు, సౌండ్ సిస్టం,డప్పులు పూర్తిగా నిషేధం.ఎన్నికల నిర్వహణకు ఆటంక పరిచినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా కఠినచర్యలు తప్పవు.17 న మూడవ విడత ఎన్నికలు జరిగే రాజంపేట రెవిన్యూ డివిజన్ లోని 12 మండలాల్లో 5 మందిఅదనపు ఎస్.పిలు, 11 మంది డి.ఎస్.పి లు, 44 మంది సి.ఐ లు, 106 మంది ఎస్.ఐ లు, 372 మంది హెచ్.సి ఏ.ఎస్.ఐ లు, 889 మంది కానిస్టేబుళ్లు, 466 మంది హోమ్ గార్డులు, 4 ప్లటూన్ల ఏ.పి.ఎస్.పి బలగాలు, 74 రూట్ మొబైల్స్, 22 స్ట్రైకింగ్ ఫోర్స్ లు, 11 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లు, 104 ఎస్.పి.ఓ లతో భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో సమస్యలను సృష్టించేవారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహి ంచడంతో పాటు బైండోవర్ చేయడం జరిగిందన్నారు.ఎన్నికల ప్రక్రియలో ఎక్కడైనా ఆటంకం కలిగించినా, గొడవలకు, ఘర్షణలకు దిగినా ఆయా వ్యక్తులందరిపై రౌడీషీట్ తెరవడం జరుగుతుందని ఎస్.పి హెచ్చరించారు.పోలింగ్, కౌంటింగ్ రోజున జరిగే ఘటనలు. ఏవైనా ఎన్నికల అక్ర మాలకు సంబంధించి డయల్ -100 లేదా జిల్లా పోలీస్ ఎన్నికల కంట్రోల్ రూం నంబర్ 9121100653 లకు లేదా జిల్లా ఎస్.పి గారి మొబైల్ నెంబర్ 94407 ,96900 కు సమాచారమివ్వాలని సూచించారు. సమాచారమిచ్చినవారి వివరా లు గోప్యంగా ఉంచుతామన్నారు.రెండో విడత ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్.పి శ్రీ కే.కే.ఎన్ అన్బురాజన్ ఐ.పి.ఎస్ కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు ముఖ్య గమనిక...జిల్లా ఎస్పీ శ్రీ కే.కే.ఎన్ అన్బురాజన్ ఐ.పి.ఎస్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటి ంచాలి. మద్యం, నగదు, బహుమతులు పంపిణీ చేయకూడదు. గొడవ, హింస, అల్లర్లు, వాగ్వాదాల వదంతులను ప్రచారం చేయకూడదు.సామాజిక మాధ్యమాల్లో ఎలాంటి రెచ్చగొట్టే పోస్టులు పోస్టు చేయకూ డదు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులెదురైనా తక్షణమే పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలి. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం..స్వేచ్ఛాయుత వాతావ ణంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పూర్తిచే శాం.ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కల్గిస్తే చర్యలు.

## తగ్గుతున్న..కరోనా

- కరోనా మరణాలు 81
  9,121 పాజిటివ్ కేసులు
- పది వేల దిగువకు కేసులు

మొదటిపేజీ తరువాయి )



**(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) :** దేశంలో మరోసారి కరోనా కేసులు పది వేల దిగువకు పడిపోయాయి. అలాగే మరణాలు 100 లోపునే నమోదయ్యాయని మంగళవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గడిచిన 24 గంటల్లో 6,15,664 మందికి కొవిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా..9,121 పాజిటివ్ కేసులు వెలుగుచూశాయి. 81 మంది మృత్యు ఒడికి చేరుకున్నారు. దాంతో ఇప్పటివరకు మొత్తం కేసుల సంఖ్య 1.09 కోట్లకు పైబడగా..1,55,813 మరణాలు సంభవించాయి. ఇక, నిన్న ఒక్కరోజే 11,805 మంది కరోనా నుంచి కోలుకున్నారు. ప్రస్తుతం వైరస్‌ను జయించిన వారి సంఖ్య 1.06 కోట్లకు పైబడగా..ఆ రేటు 97.32 శాతానికి చేరింది. అలాగే దేశంలో 1,36,872 మంది కొవిడ్ చికిత్స

# స్టీల్ ప్లాంట్ లేకపోతే విశాఖ లేద



**విశాఖ:** ఐదు లక్షల మందికి ఉపాధి కల్పించిన సంస్థ విశాఖ ఉక్కు అని.. ఆమరణ దీక్షతో ఉక్కు ఉద్యమానికి మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ఊపిరి పోశారని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన పల్లా శ్రీనివాస్‌ను చంద్రబాబు పరామర్శించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. విశాఖలో ఆనాటి పోరాటంతో స్వయంగా ఇందిరాగాంధీనే దిగివచ్చారని.. అన్నిటికంటే విశాఖే మంచిదని ఆ రోజే కమిటీ నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. 32 మంది ప్రాణ త్యాగం ఫలితమే విశాఖ ఉక్కు అని.. స్టీల్ ప్లాంట్ లేకపోతే ఇవాళ విశాఖ లేదన్నారు. ఉక్కు పరిశ్రమను సాధించే క్రమంలో చేసిన ప్రాణత్యాగాలకు సీఎం జగన్ విలువ లేకుండా చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు.

**విశాఖ అంటే నాకు ప్రాణం..** పోర్ట్ బేస్‌లో ఎక్కడా స్టీల్ ప్లాంట్ లేదని.. ఒక్క విశాఖలోనే ఉందన్నారు. ఆనాడు రైతులిచ్చిన భూమి విలువ ఇవాళ రూ.వేల కోట్లు ఉంటుందని చెప్పారు. ప్రజావేదిక విధ్వంసంతో ప్రారంభమైన వైకాపా పాలన ఇవాళ అదే తీరుతో కొనసాగుతోందని విమర్శించారు. అంతటితో ఆగకుండా కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో రాష్ట్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టడం మొదలుపెట్టారని ఆరోపించారు. “విశాఖ ప్రజల అభిప్రాయాలు తీసుకున్నాకే అమరావతిని రాజధానిగా ప్రకటించాం. విశాఖ అంటే నాకు ప్రాణం. నేను మెచ్చే నగరం ఎప్పుడూ విశాఖనే. ఇక్కడి ప్రజలు మంచివారు. నీతి, నిజాయతీతో ప్రజలుండే ప్రాంతం.. శాంతిని కోరుకునే ప్రాంతం విశాఖపట్నం. కాలక్రమేనా దేశంలోని అన్ని ప్రాంతాల వారు వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. ఇవాళ ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖ ఒకటి. రాష్ట్రానికి విశాఖ ఎప్పటికీ ఆర్థిక రాజధానిగానే ఉంటుంది” అని అన్నారు.

**ఉద్యమం జరుగుతుంటే.. జగన్ పబ్జీ ఆడుకుంటున్నారా?** ‘విశాఖకు అనేక పెట్టుబడులు తీసుకొచ్చాం. మెట్రో, భోగాపురం విమానాశ్రయం, బీచ్ రోడ్డుకు శ్రీకారం చుట్టాం. ఐటీ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ డేటా సెంటర్ ఏర్పాటు చేశాం. ఐటీ అంటే విశాఖ అనేలా తీర్చిదిద్దాం. వైకాపా అధికారం చేపట్టిన వెంటనే విశాఖలో భూదందా, కబ్జాలకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన ప్రాజెక్టులు ఇప్పుడు తిరిగి వెళ్తున్నాయి. వీరు పాలకులా? లేక కమీషన్ ఏజెంట్లా?విశాఖ ఉక్కు సంకల్పాన్ని కొనేయాలనుకుంటున్నారా? ఉక్కు పరిశ్రమపై ఇంత పెద్ద పరిశ్రమ ఉద్యమం నడుస్తుంటే.. సీఎం జగన్ ఏమయ్యారు? పబ్జీ ఆడుకుంటున్నారా?” అంటూ తీవ్రస్థాయిలో చంద్రబాబు ధ్వజమెత్తారు.‘ఉక్కు’పై ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి తెదేపా మద్దతు “రాష్ట్ర ప్రజలందరూ కలిసి ఒక ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. ఒక వ్యక్తికి కాదు.. ప్రజల హక్కులు, మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ప్రభుత్వం పిలిచినప్పుడు సహాయం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత లేదా? వైకాపా నుంచి 151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపీలను ప్రజలు గెలిపించారు.. పోరాడండి. విశాఖ ఉక్కుపై ప్రభుత్వం ముందుకు రావాలి. రాజకీయ స్వలాభం లేకుండా ఒక ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వానికి తెదేపా అన్ని విధాలా సహకరిస్తుంది. రాష్ట్ర ప్రయోజనాలు, మనోభావాలకు సంబంధించిన సమస్య వచ్చినపుడు మొట్టమొదట నిలబడేది తెలుగుదేశం పార్టీయే. అందులో ఎలాంటి సందేహం లేదు. లాభనష్టాలు, రాజకీయాలు లెక్కచేయకుండా ఆత్మగౌరవం కోసం పాటుపడేందుకు తెదేపా ఎప్పుడూ ముందుంటుంది. ఎంతో మంది ప్రాణత్యాగం, ఉద్యమ స్ఫూర్తితో సాధించుకున్న ఫలితం విశాఖ ఉక్కు. అంత సులభంగా ఎలా వదులుకుంటాం? ప్రైవేటీకరణను అడ్డుకుని విశాఖ ఉక్కు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా ప్రతిపక్ష పార్టీగా సంపూర్ణ మద్దతిస్తాం. ఉక్కు పరిశ్రమ పోరులో మీతో సహకరించేందుకు.. రాజీనామాలు చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం” అని స్పష్టం చేశారు.

## మున్సిపల్ నోటిఫికేషన్ కొత్తగా ఇవ్వాల్సిందే : టీడీపీ నేతలు



**పల్లెవెలుగు ,బ్యూరో కడప:** నిన్న ఎన్నికల కమిషన్ ప్రకటించిన మునిసిపల్ ఎన్నికల నోటిఫికేషన్ ను పూర్తిగా రద్దుపరచి కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తూ ఈరోజు కడపజిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించిన తెదేపా నేతలు.ఈ సందర్భంగా కడప అసెంబ్లీ టీడీపీ ఇంచార్జి వి.ఎస్.అమీర్ బాబు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.గత సంవత్సరం మార్చి నెలలో కడప నగర మునిసిపల్ ఎన్నికల నామినేషన్ సమయంలోఅధికార పార్టీ నేతలు ప్రతి డివిజన్లలో కొంతమంది పోలీసు అధికారులు పోటీ చేసిన అభ్యర్థులను మరియుకార్యకర్తలను కేసులు పెడతామంటూ భయభ్రాంతులకు గురి చేశారు. అలాంటి అధికారులను ఎన్నికల బాధ్యతనుండి తప్పించి నిజాయితీ గల ఆఫీసర్లను నియమించి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలాగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడలని... అలా పాల్పడిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత మునిసిపల్ ఎన్నికల సమయంలో అధికార పార్టీ వారు టి.డి.పి. అభ్యర్థులను నామినేషన్లు వేయకుండ అడ్డుకోవడం, స్క్రూటినీలో పోలీసులను అడ్డు పెట్టుకొని నామినేషన్‌పత్రాలలో అభ్యర్థులు జతచేసిన పత్రాలను తొలగించి రిజక్టు చేయడం, అభ్యర్థులను బెదిరించి బలవంతంగానామినేషన్లను ఉపసంహరించుకునే విధంగా అధికార పార్టీ నాయకులు అభ్యర్థులను ప్రలోభాలకు గురి చేసి,రాజ్యాంగ స్ఫూర్తికి భంగం కలిగించారని అన్నారు. కావున ఎస్.ఈ.సి వారు రాజ్యాంగ విలువలను కాపాడి కొత్తగా మునిసిపల్ ఎన్నికలు రీ-షెడ్యూలు ఇవ్వవలసినదిగా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోందని అన్నారు. ఇందు నకలుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల అధికారికి, కడప జిల్లా ఎస్.పి. కి పంపడమైనదని అన్నారు.ఈ కార్యక్రమంలో జలతోటి జయకుమార్, మాసా కోదండ రామ్, దండు అనిల్ పాల్గొన్నారు.

## ఆస్తులను ధ్వంసం చేయడమేనా ప్రాజాస్వామ్యంటే..?

### ఎమ్మెల్సీ బిటెక్ రవి




**పల్లెవెలుగు ,కడప :**నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ బిటెక్ రవి మాట్లాతూరాజ్యాంగ, ప్రజా స్వామ్యబద్ధంగా ఎన్నికైన సీఎం జగన్ నియోజకవర్గ పరిధిలోనే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం లేదు..అభ్యర్థులను ప్రలోభాలకు గురి చేయడం ఆస్తులను ధ్వంసం చేయడమేనా ప్రజాస్వామ్యమంటే..అధికార పార్టీ దౌర్జన్య దమనకాండకు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించ లేకపోతున్నందుకు ప్రజలకు క్షమాపణ చెబుతున్నా.స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైన నేను ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించలేక నిస్సహాయ స్థితిలో సిగ్గుపడుతున్నా.రాష్ట్రంలో టీడీపీ ఓడిపోలేదు.. ప్రజాస్వామ్యమే ఓటమి పాలైంది..ప్రలోభాలు, భయపెట్టడం, కేసులు పెట్టి గెలవడమేనా ప్రజాస్వామ్యమంటే.వైసీపీ గెలిచిందని సంకలు గుద్దుకోవడం రాష్ట్రంలో ప్రజాస్వామ్యమే ఓడిపోయింది.ఏకగ్రీవాలపై పోలీసులే ఒత్తిడి చేస్తున్నారు..సీఎం నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాల ఏకగ్రీవాల కోసం పోలీసులపైనే ఒత్తిడి తెస్తున్నారు.. కేసులు పెడతామనడం, చెట్లను నరకడం లాంటి బెదిరింపులు బలవంతపు ఏకగ్రీవాలు కాదా.

## స్ట్రాంగ్ రూమ్స్‌ను పరిశీలించిన సబ్ కలెక్టర్ కల్పనా కుమారి



**పల్లెవెలుగు, నంద్యాల :** లోకల్ బాడీ ఎన్నికల బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్ ను నంద్యాల సబ్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి పరిశీలించారు. మంగ ళవారం నంద్యాల సబ్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి నంద్యాల తహసిల్దార్ రవికుమార్ నంద్యాల మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణ తో కలిసి లోకల్ బాడీ ఎన్నికల బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను రిశీలియంచారు. నంద్యాల సబ్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి మాట్లాడుతూ ఈరోజు లోకల్ బాడీ ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, ఓట్ల లెక్కింపు కేంద్రాల కోసం అధికారులు గుర్తించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల మున్సిపల్ హైస్కూల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణంలో నీ భవనాలలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను పరిశీలించినా మని లోకల్ బాడీ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్స్ లలో బ్యారికాడింగ్ బాగా ఏర్పాటు చేయాలని ఎన్నికల నిర్వ హణ అధికారులకు ఆదేశించిన మనరు నిరంతర విద్యుత్, బల్లలు, కుర్చీలు, ఇంటర్నెట్, కంప్యూటర్, త్రాగునీరు తదితర అన్ని ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని అలాగే భద్రతా చర్యల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధించిన అన్ని శాఖల అధికారులను, పోలీసు అధికారు లనుఆదేశించినమానరు లోకల్ బాడీ ఎన్నికల బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్, ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లను కట్టుదిట్టంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినమానరు. జారీ చేయువారు డివిజినల్ పిఆర్ఓ నంద్యాల.

## నేటి నుంచి మూడవ విడత పంచాయతీ ఎన్నికలు


**-కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికలపై జిల్లా కలెక్టర్ -హరికిరణ్, ఎస్పీ అన్బురాజన్, జెసి గౌతమి మీడియా సమావేశం**



**పల్లెవెలుగు, కడప :** రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలో 188 పంచాయితీలకు గాను 129 స్థానాలకు 1892 వార్డు సభ్యులకు గాను 824 వార్డులకు ఎన్నికలు..1345 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం..101 సంస్యాత్మక, 84 అత్యంత సంస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణలో ఎన్నికలు..ఆయా ప్రాంతాల్లో బారీ పోలీసుల బలగాలను మొహరింప చేస్తున్నాం..ప్రతి పంచాయతీలో కౌంటింగ్ పక్రియను వీడియోగ్రఫితో నిర్వహిస్తాం..ఎన్నికల విధుల్లో ఆరువేల మంది పోలింగ్ సిబ్బంది, రెండు వేల మంది పోలీస్ సిబ్బంది వినియోగిస్తున్నాం..మొదటి, రెండవ విడత ఎన్నికల ప్రశాంతంగా ముగిశాయి..మండలాల వారిగా డిఎస్పీ స్థాయిలో స్పెషల్ స్టైకింగ్ పోర్స్ ఏర్పాటు చేశాం..స్వేచ్ఛగా ఓటర్లు ఓటు హక్కును వినియో గించుకోవచ్చు..మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు పూర్తయ్యే వరకు కోడ్ అమలులో ఉంటుంది.. మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నాం..రిటర్నింగ్ అధికారులకు రెండు రోజుల పాటు శిక్షణ.. పులివెందుల నుంచి బలవంతపు ఏకగ్రీవాలపై ఏలాంటి ఫిర్యాదులు అందలేదు.. ఫిర్యాదు చేస్తే స్వీకరించి వేంటనే పరిష్కరిస్తాం.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

### చిన్నారులకు అక్షరభ్యాసం



**పల్లెవెలుగు, బనగానపల్లె :** మండలంలో నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, నెహ్రూ సీబీఎస్ ఇ హైస్కూల్ నందు కరస్పాండెంట్ కోడూరు హరినాథ రెడ్డి ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి మాత పుట్టిన రోజును పురస్కరించుకొని సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులకు అక్షర స్వీకార కార్యక్రమం సశాస్త్రీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారులకు బాసర సరస్వతి మాత వద్ద అర్చన చేయించిన కుంకుమ, సరస్వతి మాత చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోడూరు కమల్ తేజా రెడ్డి, కవిత దంపతులు, మేనేజింగ్ డైరెక్టర్ కోడూరు రవితేజారెడ్డి, చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పూజలో తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి మాత జన్మదినం వేడుకలు



**పల్లెవెలుగు, అళ్ళగడ్డ :** పట్టణంలోని భారతి విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సరస్వతీ మాత జన్మదినమైన వసంత పంచమి వేడుకలు పాఠశాల కమిటీ అధ్యక్షులు టి.ఎం.సి వేణుగోపాల్, కార్యదర్శి అన్న య్య ఆచారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా హోమం నిర్వహించి అనంతరం 30 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు ముని రామకృష్ణ, పాఠశాల సిబ్బంది శంకర్ రెడ్డి, వీరన్న, నాగరాజు, రామలింగం, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఇండియన్ గ్లోబల్ స్కూల్లో : పట్టణంలోని ఇండియన్ గ్లోబల్ స్కూల్ లో కూడా వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దస్తగిరి భాష, డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు క్రమశిక్షణ, ఏకాగ్రత, ప్రణాళిక,పట్టుదలతో చదివి మంచి ర్యాంకు సాధించి పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.



## ఘనంగా వసంత పంచమి పూజలు

**పల్లెవెలుగు ,గడివేముల:** జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి పూజలు.. వసంత పంచమి సందర్భంగా మంగళవారం నాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో 94 బ్యాచ్ విద్యార్థులు ప్రతిష్టించిన సరస్వతి దేవిని అలంకరించి ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా పూజలు చేశారు. ఈ సంవత్సరంలో ఫిబ్రవరి 16న వసంతి పంచమి రావడంతో పాఠశాల ప్రాంగణంలో కొలువైన సరస్వతి దేవి ని ఆరాధించడం ద్వారా బలం మరియు జ్ఞానం వస్తుందని పాఠశాల ఇన్చార్జి హెచ్ ఎం దస్తగిరమ్మ తెలిపారు. వసంత పంచమి రోజున ఎన్నో శుభకార్యాలను నిర్వహిస్తారన్నారు సకలవిద్యా స్వరూపిణి సరస్వతీ దేవిగా జన్మదినంగా . శ్రీపంచమిని విద్యారంభ దినమని, వాగ్దేవిని ఆరాధించి, అక్షరాభ్యాసం చేయాలని బ్రహ్మవైవర్త పురాణం తెలియజేస్తుదన్నారు . విద్యాదానం జ్ఞానదానమేనని అన్న దానం తర్వాత దీనికే ప్రాముఖ్యత ఉందని. శాంతమూర్తియైన సరస్వతీ దేవి పూజించడం వల్ల అక్షరాభ్యాసం మేధో శక్తి పెరుగుతుందని అన్నారు ఈ పూజా కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 550వ జయంతి వేడుకలు

**పల్లెవెలుగు, ఆళ్లగడ్డ:** ఆళ్లగడ్డ పట్టణంలో శ్రీకృష్ణదేవరాయలు 550 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బలిజ సంఘీయుల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయలు ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు ఆళ్లగడ్డ ఆళ్లగడ్డ పట్టణంలో శ్రీకృష్ణదేవరాయలు 550 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బలిజ సంఘీయుల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయలు పాలనకుల, మతాలకు అతీతంగా, ప్రజా రంజకంగా జరిగిందని అన్నారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి నారాయణరెడ్డి, నల్లగట్ల బాలుడు, మైలేరి మల్లయ్య సి రాందాసు,అర్జిగారి నరసింహులు,అర్జిగారి శ్రీనివాసులు, సిద్ది సత్యం, గుత్తి నరసింహులు, రుద్రవరం కృష్ణమూర్తి, మంగమ్మ గారి ప్రసాద్, కొండపేట వీరయ్య దాదిరెడ్డి మహేష్, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య రాజారామ్, ఆకుల రమేష్, రామచంద్రుడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## అవకాశం ఇవ్వండి అందరితో కలిసి మరింత అభివృద్ధి చేస్తా

### కొసరాజు బలరామ కృష్ణ చౌదరి




**పల్లెవెలుగు,ఏలూరు:** దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం పెదకడిమి గ్రామానికి చెందిన బలరామ కృష్ణ టిడిపి పార్టీ శ్రేణులు బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ రేసులో ఉన్నారు.గతంలో తాను వార్డు మెంబర్ గా తన భార్య రేణుక దేవి సర్పంచిగా పనిచేశారన్నరు.బలరామ కృష్ణ అందరికీ అందుబాటులో ఉంటూ గ్రామంలో తనకంటూ మంచి పేరు ఏర్పరచుకొన్నారు.తన కుటుంబం గతం నుండి రాజకీయ నేపథ్యంలో ఉందని తన తండ్రి కేజీఆర్ వి చౌదరి కొప్పాక సొసైటీ అధ్యక్షుడు గా ఉపాధ్యక్షునిగా పని చేశారన్నారు.గ్రామంలో10వార్డులకు గాను. వాటర్లు2,100మంది ఉన్నారని.గతంలో కన్న అర్హతగల ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించామన్నారు.అదే విధంగా గ్రామములో అర్హతఉన్న అన్ని వర్గాల నిరుపేదల కుటుంబాల వారికి.గత ప్రభుత్వం లోనే రెండున్నర సెంట్లు తో పక్కా ఇళ్లు కట్టించ మని సర్పంచ్ అభ్యర్థి బలరామ కృష్ణ తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వం లో లక్షల వ్యయంతో కిలోమీటర్ల మేర సిసి రోడ్లు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు.వీధి దీపాలు మంచినీటి ఓవర్హెడ్ ట్యాంకు కి నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు.మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్మాణం చేపడత మన్నారు.స్మశాన%శీ%లో అంత్యక్రియలు జరిగే ప్రదేశానికి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేశామని తెలిపారు.నేడు నూతన టెక్నాలజీతో ఎలక్ట్రికల్ బర్నింగ్ ప్రక్రియను ఏర్పాటు చేయదలచమని అవసరం మేరకు తాను కూడా ధన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని బలరామ కృష్ణ చౌదరి తెలిపారు.హంగులకు.ఆర్భాటాలకు తానెప్పుడూ ఆమడ దూరంలో ఉంటానని.సాటి మనిషికి సహాయపడి సేవ చేయడంలో అసంతృప్తి ఉందని తెలిపారు.గ్రామంలో మరిన్ని లింకు రోడ్లు.డ్రైనేజీలు.మంచినీటి సౌకర్యం ఇలా ఎవరికీ ఇబ్బంది కలగకుండా నాయకులతో గ్రామ పెద్దలతో కలసి అనేక మైనటువంటి కార్యక్రమాలు చేపట్టా నున్నమని తెలిపారు.గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టే విషయాన్ని మాజీ ఎమ్మెల్యే చింతమనేనికి వివరించామని ఆయన సానుకూలంగాస్పందించారన్నారు. గతంలో తాము చేసిన అభివృద్ధి.సేవా కార్యక్రమాలు తోనే ఓసీ.బిసి ఇతరులు తమకు ఓటు వేసేందుకు ఉత్సాహంగా.నివురుగప్పిన నిప్పులా ఉన్నారని.తమ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఇది ఒక శాంతియుత విజయంగా జరుగుతుందని కొసరాజు బలరామ కృష్ణ చౌదరి తెలిపారు.తమను గుర్తించి మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సహకారంతో గ్రామ పెద్దలు.యువకులు.టిడిపి నాయకులు తమను బలపరచాలని తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని తెలిపారు.

## కొలను భారతిలో ప్రత్యేక పూజలు చేసిన విజయ్ చౌదరి( వైయస్సార్ సిపి నాయకులు)



**పల్లెవెలుగు, ఆత్మకూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏకైక సరస్వతి క్షేత్రమైన కొల నుభా రతిలో వసంత పంచ మి సంద ర్భంగా ప్రత్యేక పూ జలు చేసిన క్రీస్తు శేషులు పాండురంగ చౌదరి తన యుడు విజయ్ చౌదరి . కొత్తపల్లి మండల పరిధిలోని కొలను భారతి క్షేత్రంలో వసంత పంచమి సందర్భంగా కుటుంబ సమేతంగా కొలను భారతి క్షేత్రంలో కూతురికి అక్షరా భ్యాసం నిర్వహించారు . సర స్వతి అమ్మవారి మూల నక్షత్రం విశేషంతో ప్రత్యేక పూజలను నిర్వహించారు . ఈ సంద ర్భంగా విజయ్ చౌదరి మాట్లాడుతూ వసంత పంచమి నాడు అక్షరాభ్యాసం మొదలు పెడితే సకల విద్యలు సులభంగా సౌ సాధ్యమవుతాయి అనేది నమ్మకం అని అన్నారు . ఈయన వెంట ఆయన సతీమణి పాల్గొన్నారు.

## గ్రామాలలో మొబైల్ వ్యాన్‌ల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ



**పల్లెవెలుగు, చెన్నూరు :** మండల వ్యాప్తంగా ఇంటింటికి రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం వాలంటీర్లు, వీఆర్వోలు చేపట్టారు, ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా హైకోర్టు ఉత్తర్వులతో రేషన్ సరుకులు పంపిణీ నిలిపి వేయడం జరిగింది, అయితే ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కోర్టు ఉత్తర్వుల ద్వారా గ్రామాలలో రేషన్ ట్రక్కుల ద్వారా ఇంటింటికి రేషన్ ఇచ్చే కార్యక్రమం రెవెన్యూ సిబ్బంది చేపట్టింది, రేషన్ కార్డుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారి ఇంటి వద్దకే రేషన్ రావడం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు, గతంలో డీలర్ ల వద్దకు పనులు మానుకొని రేషన్ సరుకుల కోసం వెళితే గంటలకొద్దీ నిలబడాల్సి వచ్చేది, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకపోవడం, ఇంటి వద్దకే సరుకుల్ని వాలంటీర్లు, రెవిన్యూ సిబ్బంది తెచ్చివ్వడం తో గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుసుకుంటున్నారు, అలాగే ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో ప్రజలకు ప్రభుత్వం రేషన్ సరుకులు డోర్ డెలివరీ ఇవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, అదేవిధంగా మండలంలోని ఓబులంపల్లె గ్రామంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ చల్ల ప్రమీల చేతుల మీదుగా రేషన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

# నగర పంచాయతీ ఎన్నికల సందడి

### ➡ గెలుపు గుర్రాలపై వేట మొదలు పెట్టిన వైయస్సార్, ➡ తెలుగుదేశం పార్టీ నాయకులు




తెలుగుదేశం పార్టీ

**పల్లెవెలుగు , గూడూరు :** గూడూరు నగర పంచాయతీ ఎన్నికలు గత సంవత్సరం మార్చిలో నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగా నామినేషన్ల పరిశీలన జరుగుతున్న సమయంలో కరోనా మహమ్మారి తో వాయిదా పడ్డ గూడూరునగర పంచాయతీ ఎన్నికలు ఎన్నికల కమిషన్ 15వ తేదీనరీ షెడ్యూల్ విడుదల చేయడంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసిన నాటినుండి మార్చి రెండవ తేదీన నామినేషన్ల ఉపసంహరణ మొదలై మార్చి 3వ తేదీ మూడు గంటల 30 నిమిషాల వరకు వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించగా మూడవ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటల అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారని గూడూరు నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వివరాలు తెలియజేశారు. ఎన్నికల కమిషన్ రీ షెడ్యూల్ విడుదల చేయడంతో మరల గూడూరు నగర పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. నామినేషన్ల ప్రక్రియ ముగిసి ఉండడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ,తెలుగుదేశం పార్టీ నాయకులు గెలుపు గుర్రాలపై వేట మొదలు పెట్టేశారు. గూడూరు నగర పంచాయతీ కి మొత్తం 20 వార్డులు ఉండగా మొత్తం ఓటర్లు15,789 ఉండగా అందులో పురుష ఓటర్లు7,845 కాగా మహిళా ఓటర్లు7,944 ఉన్నారు. గూడూరు నగర పంచాయతీ చైర్మన్ పీఠం ఎస్సీ జనరల్ కేటాయించగా వార్డుల వారీగా రిజర్వేషన్ వివరాలు ఇలా ఉన్నాయి... 1,2, వార్డులు ఎస్సీ జనరల్,3వ వార్డు బీసీ మహిళ,4వ వార్డు జనరల్,5వ వార్డు బీసీ మహిళ,6వ వార్డు బీసీ జనరల్,7,8,9వవార్డులు మహిళా జనరల్,10వ వార్డు బీసీ జనరల్,11వ వార్డు మహిళా జనరల్,12వవార్డు జనరల్,13వవార్డు బీసీ మహిళ,14వవార్డు మహిళా జనరల్,15వ వార్డు బీసీ మహిళ,16వ వార్డు జనరల్ మహిళ,17వవార్డు ఎస్సీ జనరల్,18,19,వవార్డులు జనరల్,20వవార్డు ఎస్సీ జనరల్ కు కేటాయించారు. గూడూరు నగర పంచాయతీలోని 20 వార్డు లకు సంబంధించి ఇప్పటివరకు 100 నామినేషన్లు దాఖలు కాగా అందులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున 40, తెలుగుదేశం పార్టీ తరపున 31, మంత్ర అభ్యర్థులు 20, భారతీయ జనతా పార్టీ తరపున08, జనసేన పార్టీ తరపున01, నామినేషన్లు దాఖలయ్యాయి. మార్చి 3వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటల సమయం వరకు ఉపసంహరణ గడువు ఉండగా అదే రోజు సాయంత్రం బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేస్తారు. మార్చి 10వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్, 14వ తేదీన ఉదయం ఎనిమిది గంటల నుండి ఓట్ల లెక్కింపు మొదలవుతుందని ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన షెడ్యూల్లో చెప్పబడింది. గూడూరు నగర పంచాయతీ గా మార్పు చెందిన తర్వాత రెండవసారి నగర పంచాయతీ ఎన్నికలు జరుగుతుండడంతో ప్రధాన పార్టీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, విష్ణు వర్గీయులు, పోటాపోటీగా ఎన్నికల బరిలో నిలువ నున్నారు. ప్రజలు ఓటు అనే ఆయుధంతో ఏ పార్టీకి పట్టం కట్టనున్నారో అని అప్పుడే వాడివేడిగా ప్రజల్లో చర్చలు మొదలయ్యాయి. అటు అధికార పార్టీ ఎమ్మెల్యే సుధాకర్, ఎమ్మెల్యే అనుచరవర్గం అస్లాం, ప్రతిపక్ష పార్టీ మాజీ కేంద్రమంత్రి కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎదురు విష్ణువర్ధన్ రెడ్డి గూడూరు నగర పంచాయతీ చైర్మన్ పీఠం కైవసం పై ఎవరికి వారుకసరత్తు ముమ్మరం చేస్తున్నారు.

## బరిలో నిలుచున్న సర్పంచ్ అభ్యర్థులు



**పల్లెవెలుగు, ఆదోని:** ఆదోని టౌన్ పల్లెవెలుగు బీ నాలుగో విడత స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా మండలంలో 38 సర్పంచ్ స్థానాలకు గాను 136 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.మండల వ్యాప్తంగా 380 వార్డులకు గాను 887 వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు బరిలో నిలిచారు. జిల్లా ఎన్నికల సహాయక అధికారి గీత వాణి అభ్యర్థులకు మంగళవారం గుర్తులు కేటాయించారు. గుర్తులు కేటాయించడంతో బరిలో నిలుచున్న అభ్యర్థులు వారి గుర్తులతో ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

## కొలను భారతిలో ప్రత్యేక పూజలు



**పల్లెవెలుగు, ఆత్మకూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏకైక సరస్వతి క్షేత్రమైన కొలనుభారతి లో వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన ది నంద్యాల విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి. వారం కొత్తపల్లి మండల పరిధిలోని కొలనుభారతి క్షేత్రంలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి అమ్మవారి మూల నక్షత్రం విశేషంతో ప్రత్యేక పూజలను నిర్వహించారు .ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వసంత పంచమి నాడు అక్షరాభ్యాసం మొదలు పెడితే సకల విద్యలు సులభంగా సాధ్యమవుతాయి అనేది నమ్మకం అని అన్నారు . ఈయన వెంట సతీమణి విజయ రామకృష్ణ రెడ్డి, ప్రగతి రెడ్డి, పాల్గొన్నారు.

## రేపు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ భవనం ప్రారంభం

### - ప్రారంభోత్సవంలో పాల్గొనున్న ఆర్యవైశ్య ప్రముఖులు

**పల్లెవెలుగు, విజయవాడ:** పేద ఆర్యవైశ్యల అభ్యున్నతికి ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ భవనం రేపు ప్రారంభోత్సవం చేయనున్నట్లు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు సిఎ పెనుగొండ సుబ్బారాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ గాంధీనగర్, ఐనాక్స్ థియేటర్ సమీపంలో ది.17.2.2021 (బుధవారం) సాయంకాలం 6 గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యులు టి.జి. వెంకటేష్, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శిద్దా రాఘవరావు, విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి , గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, టిటిడి ట్రస్టు బోర్డు సభ్యులు చిప్పగిరి వెంకట ప్రసాద్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, రైట్ ఇన్ఫర్మేషన్ కమీషనర్ రేబాల శ్రీనివాసరావు, మహాసభ నాయకులు దరిశి శ్రీనివాసు ( వాసు ), తదితరులు పాల్గొంటారన్నారు. భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, ఆర్యవైశ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# 11వ పోలీస్ బెటాలియన్‌లో పదోన్నతి పరీక్ష







**పల్లెవెలుగు , కడప క్రైమ్ :** కడప భాకరాపేట లోని 11 వ పోలీస్ బెటాలియన్ లో రెండు వారాలుగా ప్రీ ప్రమోషనల్ శిక్షణ పొందుతున్న 32 మంది ఏ.ఆర్.ఎస్.ఐ ల నుండి ఆర్.ఎస్.ఐ లు గ పదోన్నతి లో భాగంగా శిక్షణ పొందుతున్న వారికి పదోన్నతి పరీక్ష నిర్వహించడానికి చీఫ్ ఎగ్జామ్ ఏ.పీ.ఎస్.పి కర్నూలు బెటాలియన్ డి ఐ జి - 3 హాజరయ్యారు. ఇందులో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ కేశవ రెడ్డి మరియు ఎం చిరంజీవి లు ఆర్ ఐ మెంబర్లుగా చివరి ఇండోర్ అవుట్డోర్ పరీక్షలు నిర్వహించారు. రాత పరీక్షలు మరియు అన్ని రకాల ఆయుధాలలో ప్రావీణ్యం సంఘ విద్రోహ శక్తులను ఎదుర్కోవడంలో మరియు విధులలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా డి ఐ జి - 3 వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విధులను క్రమశిక్షణతో మరియు అంకితభావంతో నిర్వహించాలని సూచించారు.

## సమర్ధంగా ఎన్నికలు నిర్వహిద్దాం

### కర్నూలు నగర పాలక కమిషనర్ డి.కె.బాలాజీ



**కర్నూలు, పల్లెవెలుగు:** మునిసిపల్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో నగర పాలక పరిధిలో సమర్ధవంతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఆర్వో, ఏఆర్వోలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిద్ధంగా ఉండాలని కర్నూలు నగర పాలక కమిషనర్ డి.కె.బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కమిషనర్ బాలాజీ గారు నగరంలోని వార్డుల వారీగా ఉన్న ఆర్వో, ఏఆర్వోలతో సమావేశమయ్యారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఇవ్వాల్సిన శిక్షణ ప్రక్రియ నిర్దిష్ట సమయ సమాచారాన్ని ఆర్వోలకు తెలియజేస్తామన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు, చట్టాలు, నియమ నిబంధనలకు లోబడే నామినేషన్ల ఉపసంహరణ, తుది జాబితా, బ్యాలెట్ పత్రాల ప్రింటింగ్, ఎన్నికల సామగ్రి తరలింపు, పోలింగ్, కౌంటింగ్, రీకౌంటింగ్ ప్రక్రియలు జరగాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన లేదా రిజిస్టర్డ్ పార్టీలకు చెందిన అభ్యర్థులెవరైనా మరణిస్తే ఆ వార్డు ఎన్నిక వాయిదా పడుతుందన్న రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు, విధివిధానాలను ఆర్వోలు తప్పక పాటిస్తూ సరిచేసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, నగర పాలక ఎన్నికల కోఆర్డీనేటర్ వెంకటేశ్వర్లు, ఆర్వోలు... అగ్రికల్చర్ పిడి ఉమామహేశ్వరమ్మ, ఐసీడీస్ పిడి భాగ్యరేఖ, మార్కెటింగ్ శాఖ ఏడి సత్యనారాయణ చౌదరి, డిడి జయప్రసాద్, ఆప్కో ఏడీ వెంకటేశ్వర్లు మరికొందరు ఆర్వోలు పాల్గొన్నారు.




## మేలైన సాగు పద్ధతులపై రైతులకు మెలకువలు

**పల్లెవెలుగు, రుద్రవరం:** రబీలో సాగు చేసిన మినుము వరి మొక్కజొన్న పంటలపై మేలైన సాగు పద్ధతులను ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు వరప్రసాద్ వ్యవసాయ అధికారి ప్రసాదరావు రైతులకు వివరించారు. ఆత్మ పథకం లో భాగంగా మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో మంగళవారం రబీలో సాగు చేసిన పంటలపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రబీలో సాగు చేసిన మినుము వరి మొక్కజొన్న లో చేపట్టవలసిన మేలైన సాగు పద్ధతులపై రైతులకు వివరించారు. ప్రధానంగా వరి మినుము పంటలు చీడపీడల నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు ఇందులో పొలం ఘట్లను శుభ్రంగా ఉంచుకోవాలని పొలంలో పక్షి స్థావరాలు ఏర్పాటు చేసుకోవాలని లింగాకర్షక బుట్టల తో పాటు పసుపుపచ్చని జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని వీటితో పాటు తదితర అంశాలపై రైతులకు వివరించారు. పంటలు సస్యరక్షణ చేపట్టడం వలన వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించి నికర ఆదాయం పెంచుకొనుటకు వీలు కలుగుతుందని వ్యవసాయాధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పల్లెవెలుగు



# నిష్పక్షపాతంగా.. నిర్వహించండి

➡ ఎన్నికల నిర్వహణ విజయవంతం చేయండి

➡ డిప్యూటీ కలెక్టర్లను ఆదేశించిన కలెక్టర్ జి. వీరపాండియన్




**పల్లెవెలుగు, కర్నూలుబ్యూరో:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు 14 మండలాల్లో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు పారదర్శకంగా, నిష్పక్ష పాతంగా, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ విజయవంతం చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను కలెక్టర్ జి.వీరపాండియన్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ ఎన్నికల వార్ రూమ్/కంట్రోల్ రూమ్ లో మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ పై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లతో జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అథారిటీ జి.వీరపాండియన్ సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ మరియు అభివృద్ధి) రామ సుందర్ రెడ్డి, ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ నిధి మీనా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అథారిటీ జి.వీరపాండియన్ మాట్లాడుతూ మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచేందుకు తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల పోలింగ్ జరిగేలా స్పెషల్ ఆఫీసర్ లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు రాత్రి 10 గంటల లోపు పూర్తి చేసేలా ప్రణాళికలు చేపట్టాలన్నారు. అనవసరంగా రీకౌంటింగ్ చేపట్టకుండా ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కౌంటింగ్ ఎక్కడైతే జరుగుతుందో అక్కడ ఖచ్చితంగా వీడియోగ్రఫీ చేయించాలన్నారు. పత్తికొండ మండలం లో మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు పోలింగ్, ఓట్ల లెక్కింపు పర్యవేక్షణ కోసం ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ నిధి మీనా తోపాటు డ్వామా పిడి అమర్నాథరెడ్డిలను పంపిస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



# 'మూడో విడత'కు ఏర్పాట్లు సిద్ధం

➡ కలెక్టర్, జిల్లా ఎన్నికల అథారిటీ జి. వీరపాండియన్

➡ నిర్భయంగా ఓటు వేయండి

➡ ఎస్పీ కాగినెల్లి ఫక్కీరప్ప




**పల్లెవెలుగు, కర్నూలుబ్యూరో:** జిల్లాలో మూడో దశ పంచాయతీ ఎన్నికలను ఈ నెల 16న (బుధవారం) నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అథారిటీ జి.వీరపాండియన్, ఎస్పీ డా.కె. ఫక్కీరప్పలు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ పకడ్బంది ఏర్పాట్ల పై ౣ కలెక్టర్ , జిల్లా ఎన్నికల అథారిటీ జి.వీరపాండియన్, ఎస్పీ డా.కె.ఫక్కీరప్పలు సంయుక్తంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ మరియు అభివృద్ధి) రామ సుందర్ రెడ్డి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ నిధిమీనా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అథారిటీ జి.వీరపాండి యన్ మాట్లాడుతూ ఈ నెల 17న ఆదోని మరియు కర్నూలు డివిజన్లోని 14 మండలాలలో 245 గ్రామ పంచాయతీల్లో సర్పంచు, 2,516 వార్డులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఇప్పటికే 26 గ్రామ పంచాయతీ సర్పంచు, 557 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయన్నారు. 219 గ్రామ పంచాయతీలలో సర్పంచు, వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికలు జరగనున్న 219 గ్రామ పంచాయతీలలో సర్పంచు స్థానాలకు 647 మంది, వార్డు స్థానాలకు 4,328 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని కలెక్టర్ వివరించారు. ఇందుకోసం 2,204 పోలింగ్ స్టేషన్లలో 4,91,829 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ లను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి తరలించామన్నారు. మూడో విడత పంచాయతీ ఎన్నికల పటిష్టతకు దాదాపు 6,604 మంది సిబ్బందిని కేటయించామన్నారు. గుర్తించిన 605 సమస్యాత్మక, 374 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ పై వెబ్ కాస్టింగ్, వీడియో గ్రఫీ చిత్రీకరిస్తున్నా మన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ అధికారులను మైక్రో పరిశీలకులుగా ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతి ప్రక్రియను రికార్డుల్లో నమోదు చేసేలా ఆదేశించామన్నారు .రెండవ విడత కౌంటింగ్ లో రీకౌంటింగ్ నిర్వహించాలని అభ్యర్థనలు వచ్చిన మేరకు రాష్ట్ర ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి కౌంటింగ్ సెంటర్ లో వీడియోగ్రఫీ ఏర్పాటు చేయిస్తున్నామని కలెక్టర్ వివరించారు. కౌంటింగ్ హాలులో సర్పంచ్, వార్డు స్థానాలకు సంబంధించిన ఏజెంట్లను ఒకరిని మాత్రమే అనుమతిస్తామన్నారు. కౌంటింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు రెండు మండలాలకు కలిపి ఒక డిప్యూటీ కలెక్టర్ ను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఎన్నిక నిర్వహించేందుకు 12,560 మాస్కులు, 2,780 హ్యాండ్ శానిటైజర్లు, 438 థర్మల్ స్కానర్లు, ఫేస్ షీల్డ్ 6170, పి పి ఈ కిట్స్ 220 లను అందుబాటులో ఉంచామన్నారు .గత రెండు విడతల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహహించేందుకు సహకరించిన అధికారులు, పోలింగ్ సిబ్బంది, మీడియా విలేకరులకు ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఇదేరీతిలో వచ్చే రెండు విడతల్లో కూడా ప్రశాంత పోలింగ్ కు సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ డా. ఫకీరప్ప మాట్లాడుతూ ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతాల్లో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన పోలీస్ బందోబస్తును మోహరించారన్నారు. ఒక కమాండెంట్, నలుగురు అడిషనల్ ఎస్పీలు, 20 మంది డీఎస్పీలు, 65 మంది సీఐలు, 84 మంది ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్కానిస్టేబుల్ తదితర పోలీసు సిబ్బంది మొత్తం 2,557 మందిని కేటాయించామన్నారు. పోలింగ్ రోజున ఓటర్లకు అంతరాయం కలిగించేలా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినా, హింసాత్మక సంఘటనలకు పాల్పడితే పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణించి ఎంతటివారినైనా ఉపేక్షించబోమని ఎస్పీ వివరించారు. నేర చరిత్ర గల. 19,342 మందిని బైండోవర్ చేసి 2017 కేసులు నమోదు చేశామన్నారు. ఇప్పటివరకు 2 కోట్ల 12 లక్షల నగదు, 1395 లీటర్ల నాటుసారా, 5,853 లీటర్ల మద్యం, 753 చీరలు, 31 ఫోర్ వీలర్లు, 19 త్రీ వీలర్లు, 75 టూ వీలర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే బంగారం 4.29 కేజీలు, 438.5 క్యారెట్ల వజ్రాలు, 65 లక్షలు విలువ చేసే వెండిని స్వాధీనం చేసుకుని ఆదాయపన్ను శాఖకు అప్పగించామనున్నారు.

# పాత నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలి

## కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి



**పల్లెవెలుగు , కర్నూలు :** రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిపేందుకు పాత షెడ్డుల్ ను కొనసాగిస్తూ ఆగిపోయినప్పటి నుండి ఎన్నికల ప్రక్రియను ప్రకటించడం సబబు కాదనీ, కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ రోజు వారు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కమీషనర్ మున్సిపల్ ఎన్నికలకు సంభందించిన పాత షెడ్యులను పూర్తిగా రద్దుచేసి కొత్తగా నోటిఫికేస్ ఇచ్చి ఎన్నికలు జరిపించాలని విజ్ఞప్తిచేస్తున్నాను. పాత నోటిఫికేషన్ సందర్భంగా జరిగిన ఆరాచకాలు ఆంధ్రప్రదేశ్ ను మరో బీహార్‌ను తలపించే విధంగా జగన్ పార్టీ వారు వ్యవహరించి ఎన్నో అరాచకాలు సృష్టించి, ప్రతిపక్షపార్టీల వారిని భయభ్రాంతులకు గురిచేసి, వైకాపా నాయకులు ఏకగ్రీవాలు చేసుకున్నారనీ, అలాంటప్పుడు ప్రస్తుతం పాత నోటిఫికేషన్ను కొనసాగించడం వల్ల ఉపయోగం లేదని, ప్రజాస్వామ్యము మరోసారి అపహాస్యం పాలౌతుందని ఆయన పేర్కొన్నారు. అధికారం చేతిలో ఉందనీ వై.సి.పి. నాయకులు తమ అనుచరులను దౌర్జన్యంగా, ప్రతిపక్ష పార్టీల వారిని నానా రకాలుగా ఇబ్బందులు పెట్టి చివరికి ఇండ్లపై దాడులు చేసి నామినేషన్ వేసిన ఇతర పార్టీల వారిని ఉపసంహరింపచేశారు. అలా చేయని వారిని బలవంతంగా పోలీసులచేత చేయించారు తప్పుడు కేసులు బనాయించి బయభ్రాంతులకు గురిచేసి పోటీలో లేకుండా చేసుకున్నారనీ, ఇలాంటి పరిస్థితిలో తిరిగి అదే నోటిఫికేషన్ కొనసాగించడంతో ఉపయోగం ఉండదనీ తెలిపారు. ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికలలో ఎన్నికల కమీషన్ వారు ఇచ్చిన ధైర్యంతో ప్రజలు స్వచ్ఛందంగా ఓటుహక్కును వినియోగించుకొన్నారనీ, అయినా కొన్ని చోట్ల అధికార పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారు. అధికారులను బెదిరించి తమ అనుచరులను గెలిచినట్లు ప్రకటింప చేసుకున్నారు. రాత్రివరకు తెలుగుదేశం పార్టీ సానుబూతిపరులు గెలిచారన్నారు. తర్వాత రాత్రికి రాత్రి వై.సి వారు గెలుపొందినట్లు ప్రకటించేలా చేసుకున్నారనీ, ఒక్క అవకాశమనీ అడిగిన ముఖ్యమంత్రి జగన్మోహనొడ్డి చేస్తున్న కడప ఫ్యాక్షన్ రాజకీయాలు, అప్రజాస్వామిక పద్ధతులను తమ ఒక ఓటు ద్వారా చెప్పుదెబ్బకొట్టారనీ అది జీర్ణించుకోలేక అధికారులపై పడ్డారనీ అయన వివరించారు. గతంలో అమరావతిలోనే జగన్ ఇల్లు కట్టుకున్నారు. రాజదాని మార్పు ఉండదనీ గొప్పగా చెప్పిన వై.సి.పి. మంత్రులు ఇప్పుడు రాజదానిని అమరావతి నుండి విశాఖకు మార్పుచేస్తుంటే ఎందుకు నోరు విప్పరనీ ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి అస్తులకు విలువ పెంచుకునేందుకు రాజదాని మార్పు చేస్తున్న ముఖ్యమంత్రి ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంటును ప్రయివేటీకరణ కాకుండా ఎందుకు ఆపలేక పోతున్నారనీ, మీరు 22మంత్ర లోక్ సభ,6 రాజ్యసభ సభ్యుల బలమున్నప్పటికీ కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదనీ, మీరు ముందుండి పోరాడండి మీకు మద్దతుగా ఉంటామనీ అన్ని పార్టీల వారు చెపుతున్నారు కనుక మీరు ఆదిశగా మీ యంపిలను పోరాటానికి సిద్ధం చేయాలనీ డిమాండ్ చేస్తున్నాను ప్రస్తుతం రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్దంగా జరుగాలంటే కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చి కేంద్రబలగాల రక్షణలో ఎన్నికలు జరుపించాలని, ప్రతిపక్ష పార్టీల వారికి ఎన్నికల్లో పోటీచేసేందుకు తగిన అవకాశం కల్పించి ఆధికార పార్టీ వారి అక్రమాలను, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో కె. నాగేంద్రకుమార్, పోతురాజు రవికుమార్, యస్. అబ్బాస్, చిన్నమ్మి, ముంతాజ్, ప్రవీణ్, బజారన్న, మొదలగు వారు పాల్గొన్నారు.

# కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలి




**పల్లెవెలుగు, కర్నూలు :** నేషనల్ ఉమెన్స్ పార్టీ కార్యాలయం లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. 15వ తేదీన ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన పాత నామినేషన్లు రద్దు పరుస్తూ కొత్తగా నామినేషన్ ప్రక్రియ అమలు చేయాలని నేషనల్ ఉమెన్స్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి యస్.హసీనా బేగం ఒక్క ప్రకటనలో విలేఖరులకు తెలిపారు కరోనా టైం లో నగర కార్పొరేటర్ నామినేషన్‌లు రద్దు పరుస్తూ కొత్త నోటిఫికేషన్ అమలు చేయాలని నేషనల్ ఉమెన్స్ పార్టీ తరుపున కోరుచున్నాము డివిజన్ వైస్ ఎస్సి, ఎస్టి, బీసి మైనారిటీ ప్రక్రియను కూడా గతంలో ఉన్న జోఓ ను రద్దు పరుస్తూ అన్నీ రాజకీయ పార్టీలతో సమావేశం పరుస్తూ రిజర్వేషన్ ప్రక్రియలను సమానంగా న్యాయం జరిగేలాగా ఉత్తర్వులు జారీ చేయాలని అని కోరుచున్నాము. ఇందులో నేషనల్ ఉమెన్స్ పార్టీనీ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఎన్.మేరీ, ఉమెన్స్ వింగ్ జనరల్ సెక్రెటరీ కృష్ణవేణి, యూత్ వింగ్ ప్రెసిడెంట్ యస్. ఇంతియాజ్, కొత్తపేట ఇంఛార్జి ప్రసన్న, స్టూడెంట్స్ వింగ్ జనరల్ సెక్రెటరీ దివ్య, మరియూ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజనీతిజ్ఞుడు శ్రీకృష్ణదేవరాయలు

## వైయస్సార్ 24 పౌండేషన్ రాయలసీమ ఇంచార్జ్ కేదార్నాథ్



**పల్లెవెలుగు, కర్నూలు:** శ్రీ కృష్ణదేవ రాయలు రాజనీతిజ్ఞుడు అని దక్షిణ భారతదేశ మంతటా యుద్ధంలో గెలుపొంది విజయకేతనం ఎగురవేశారనీ వైయస్సార్ 24 పౌండేషన్ రాయలసీమ ఇన్చార్జి కేదార్నాథ్ అన్నారు. శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాషను దశదిశలా వ్యాపించేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా తన రాజ్యంలో పాండిత్యం ఉన్న కవులనుపోషించారని ఆయన పేర్కొన్నారు. తన పాలనలో ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా ప్రజలను తమ కన్న బిడ్డల్లా చూసుకున్నారు అని అభివర్ణించారు. ఎంతో ప్రసిద్ధి చెందిన విజయనగర సామ్రాజ్యాన్ని హస్తగతం చేసుకొని సామ్రాజ్య చక్రవర్తిగ ప్రజలు అతన్ని కొనియాడారు అని అన్నారు. ఇరవై సంవత్సరాల వయసులో ఫిబ్రవరి 4, 1509న విజయనగర రత్నసింహాసనాన్ని అధిష్టించిన చక్రవర్తి అని అన్నారు. శ్రీ కృష్ణదేవ రాయలు విజయనగరా ధీశులందరిలోకీ చాలా , గొప్ప రాజనీతిజ్ఞుడు అని అంతేగాక సైన్యాధికారి, భుజబల సంపన్నుడు ఆర్థిక వేత్త మత సహనము కలవాడు అని అభి వర్ణించారు శ్రీకృష్ణదేవరాయలుని. పట్టిన పట్టు విడువని వాడు కవి పోషకుడు అని అన్నారు ఇతను దక్షిణ భారతదేశం మొత్తం ఆక్రమించినాడు జయకేతనం ఎగురవేశారు అని అన్నారు రాయలసీమ ఇంచార్జ్ వైయస్సార్ 24 పౌండేషన్ కేదార్ నాథ్. ఈ కార్యక్రమంలో పర్ల సూరీడు, 14 వ వార్డు ఇంచార్జ్, జశ్వంత్, వసంత్, శేషు, సచిన్ పాల్గొన్నారు

# నగరాభివృద్ధే ఏకైక లక్ష్యం : బి.వై రామయ్య





**పల్లెవెలుగు, కల్లూరు అర్బన్ :** కర్నూలు 19వ వార్డు వైఎస్సార్ సిపి నాయకులు దాసరి శ్రీనువాసులు (హెూటల్) ఆహ్వానం మేరకు, వారి నివాసానికి విచ్చేసి, వారు ఏర్పాటు చేసిన అల్పాహార విందును స్వీకరించిన వైఎస్సార్ సిపి కర్నూలు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు బి.వై రామయ్య. అనంతరం కాలనీ వాసుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బి.వై రామయ్య మాట్లాడుతూ, "వార్డులో ప్రధాన సమస్యలు, మున్సిపల్ అధికారుల వ్యవహారశైలి, సంబంధిత అధికారుల బాధ్యత రాహిత్యం వంటివి అన్ని దృష్టికి వచ్చాయని, ఎన్నికల అనంతరం అన్నింటిపై దృష్టి సారిస్తామన్నారు.గత పదేళ్ళుగా మున్సిపల్ కార్పొరేషనుకు ఎన్నికలు నిర్వహించకపోవడం వల్లే అభివృద్ధి ఆగిపోయిందనీ, దీనికి మూల్యం టిడిపి చెల్లించుకోక తప్పదన్నారు. అనంతరం బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం వారు వారి సమస్యలు వివరించి, వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా అడ్వకేట్ రమణయ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.హుస్సేన్ రెడ్డి గార్ల నివాసాలకు వెళ్లి, వారికి కాసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, వైఎస్సార్ సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు వై.సుధా , బిసి కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి , వైఎస్సార్ కల్లూరు అర్బన్ కన్వీనర్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, వైఎస్సార్ సిపి నాయకులు రసూల్ , కే.అనిల్ కుమార్ (డిష్) , బిసి జెఏసి జిల్లా అధ్యక్షులు బేతం కృష్ణుడు , మాదాసు నాగరాజు, శ్రీనివాసులు , గంటేపోగు రవికుమార్ (చిన్నా), తిరుపాలు , వైఎస్సార్ సిపి మైనారిటీ నాయకులు యూనూస్ , వైఎస్సార్ సిపి మహిళ బిసి విభాగం నాయకురాలు నాగేశ్వరి నాయుడు, చంద్రికా తదితరులు పాల్గొన్నారు.

Editor , Publisher, Printer & Owner : **M. KRUPAVARAM,** Door NO. 46/788A, 1st Floor, Opp III Town Police Station, Budhawar Peta, Kurnool 518002, A.P.
Printed at : Narendra Printers, 64/156, Near Municipal Open Air Theatre, S.Nagappa Street, Kurnool - 518 001, *pallevelugu999@gmail.com*, Phone No: 08518 - 279555. Regd : RNI No. APTEL/2013/48484